
# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 30, జులై 2024

16 పేజీలు



## జిల్లాలో 82,593 మందికి రైతు కుటుంబాలకు రుణమాఫీ

ప్రభాతవార్త, సూర్యాపేట: ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు రుణమాఫీ పథకం అమలు జిల్లాలో రెండు విడతలు కలిపి **82,593** రైతు కుటుంబాలకు రైతు రుణమాఫీ నిధులు మంజూరయ్యాయని, మొదటి విడతగా రూ.లక్షలోపు **56,217** మంది రైతు కుటుంబాలకు రూ.**282.78** కోట్లు మంజూరిగాక, సెకండ్ ఫేసులో లక్ష నుండి **1.50**లక్ష వరకు రుణం తీసుకున్న **2,376** మంది రైతు కుటుంబాలకు **250** కోట్లు **30**వ తారీఖున రైతులకు వారి ఖాతాలో జమ కానున్నాయని, రెండు దఫాలుగా జిల్లాలో రైతులకు రుణమాఫీ కింద **532.78** కోట్లు ప్రభుత్వం విడుదల చేసిందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

2లో...



2 లో..

# బ్రతుకుతెరువు కోసం వలసలు

- పొట్టకూటి కోసం తప్పని తిప్పలు
- వరి నాట్లకోసం ఊరుగాని ఊరు ప్రయాణం
- రోజుకు రూ.500 నుండి 800 వరకు కూలీ
- ఆటోల్లో డిసిఎంలో కిక్కిరిసి వెళుతున్న కూలీలు
- పొంచిఉన్న ప్రమాదం

పెన్‌పహాడ్, **29**జూలై, ప్రభాతవార్త: మండలంలో కాలం కాకపోవడంతో కూలీపని మీద ఆధారపడిన కూలీలు తమ బతుకుదెరువు కోసం ప్రాణాలు చేతిలో పెట్టుకుని ప్రయాణం చేస్తూ సుదూర ప్రాంతాలకు వరి నాట్ల కోసం వలసలు వెళుతున్నారు.వర్షాలు సరిగ్గా పడక పంటలు పండుతాయో లేదోనని ఆవేధనకు గురవుతున్న కూలీలు తమ కుటుంబాలను పోషించుకోవడం కోసం పోటీపడి మరీ మండలాలు, జిల్లాలు దాటి పక్క రాష్ట్రాలకు కూలీకోసం వెళ్లక తప్పడంలేదు.పొట్టకూటికోసం ఇబ్బంది పడుతున్న కూలీలకు రోజుకు **500**నుండి **800** వరకు కూలీ లభిస్తుందని ఆశతో కూలి పనులకు వెళుతున్నారు.


# రైతు భీమా అన్నదాతకు భీమా

## రైతులు ఆగస్టు 5లోపు దరఖాస్తు చేసుకోవాలి

## నేడే సవరణలకు చివరి తుది గడువు

2లో...

చిట్యాల రూరల్, జులై 29, ప్రభాతవార్త: వానాకాలం సాగు పనులు జోరుగా కొనసాగుతున్నాయి. విద్యుదాఘాతం, అనారోగ్యం, ప్రమాదాలు లేదా ఆత్మహత్య ఇలా మృతి చెందిన రైతుల కుటుంబాలకు ఆదుకునేందుకు ప్రభుత్వం రైతు భీమా పథకాన్ని ప్రవేశపెట్టింది.






# నివృత్తి చేయడానికి దిక్కెవరూ..?

- దరఖాస్తుల స్వీకరణకే పరిమితం అవుతున్న వ్యవసాయ శాఖ
- ఎడిట్ ఆప్షన్ లేక చేతులెత్తేస్తున్న అధికార యంత్రాంగం
- మల్లగొల్లాలు పడుతున్న అన్నదాతలు
- గాడి తప్పుడుతున్న ప్రభుత్వ లక్ష్యం

భువనగిరి, ప్రభాతవార్త : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే రుణమాఫీ పథకంలో దొర్లిన తప్పులను నివృత్తి చేయాల్సిన అధికార యంత్రాంగం స్పష్టమైన విధివిధానాలు లేక చేతులెత్తేస్తున్నారు. కుటుంబాలకు సంబంధం లేని వ్యక్తుల వివరాలను రుణమాఫీ పొందే రైతుల కుటుంబాలకు జమ చేయడంతో ప్రభుత్వం ప్రకటించిన రూ.1లక్ష లోపు రుణమాఫీ జాబితాలో చోటు దక్కకుండా పోయింది.

2 లో

# జిల్లాలో 82,593 మందికి రైతు కుటుంబాలకు రుణమాఫీ

మొదటి పేజీ తరువాయి...

ప్రభాతవార్త,సూర్యాపేట: ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు రుణమాఫీ పథకం అమలు జిల్లాలో రెండు విడతలు కలిపి 82,593 రైతు కుటుంబాలకు రైతు రుణమాఫీ నిధులు మంజూరయ్యాయని, మొదటి విడతగా రూ.లక్షలోపు 56,217 మంది రైతు కుటుంబాలకు రూ.282.78 కోట్లు మంజూరిగాక, సెకండ్ ఫేసులో లక్ష నుండి 1.50లక్ష వరకు రుణం తీసుకున్న 2,376 మంది రైతు కుటుంబాలకు 250 కోట్లు 30వ తారీఖున రైతులకు వారి ఖాతాలో జమ కానున్నాయని, రెండు దఫాలుగా జిల్లాలో రైతులకు రుణమాఫీ కింద 532.78 కోట్లు ప్రభుత్వం విడుదల చేసిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. రెండో విడత రుణమాఫీ పథకం అమలు మంగళవారం ఉదయం 11 గంటలకు సూర్యాపేటలోని కలెక్టరేట్ కార్యాలయ సమావేశం మందిరంలో జరుగుతుందని కావున రైతులు, ప్రజాప్రతినిధులు, పాత్రికేయులందరూ సకాలంలో హాజరు కావాల్సిందిగా కలెక్టర్ ఒక ప్రకటనలో కోరారు.

# టిఆర్‌నగర్‌లో సమస్యల తిష్ట

**బురద మయమైన రోడ్లు**

**పాఠశాలకు వెళ్లడానికి ఇబ్బంది పడుతున్న విద్యార్థులు**

**వీధి దీపాలు లేక ఇబ్బందులు పడుతున్న కాలనీవాసులు**

**జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణంలోని టిఆర్‌నగర్‌లో సమస్యలు తిష్ట వేయడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.టిఆర్‌నగర్‌లోని 47,48 వార్డులలో రోడ్డు సమస్యతో పాటు,విద్యార్థులు పాఠశాలకు వెళ్లడానికి రోడ్డు మొత్తం బురదమయం కావడం,డ్రైనేజీ సమస్య,వీధిలైట్లు,లేకపోవడంతో వార్డు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్లే రోడ్డు గత కొద్ది రోజుల నుండి కురుస్తున్న వర్షాల కారణంగా బురదమయం కావడంతో ఆ పాఠశాలకు వెళ్లడానికి విద్యార్థులు ఆ బురదలోనే నడుచుకుంటూ వెళ్లడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.రహదారిపై వృద్ధులు, వాహనదారులు ఇబ్బందులు పడుతూ ప్రమాదాలకు గురవుతున్నామని ఆయా కాలనీవాసులు పేర్కొంటున్నారు.అంతే కాకుండా కొన్ని కాలనీలలో వీధి దీపాలు లేక రాత్రి వేళలో బయటికి వెళ్లడానికి కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నట్లు పేర్కొంటున్నారు.డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేక మురికి నీరు వర్షపునీరు ఇంటిలోకి చేరుకోవడం వలన కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నట్లు పేర్కొంటున్నారు.ఉన్న డ్రైనేజీలు కూడా చెత్తాచెదారం తొలగించకపోవడంతో వర్షపునీరు రోడ్డు పైకి వచ్చి ఇల్లలోకి వస్తున్నట్లు ఆయా కాలనీవాసులు పేర్కొంటున్నారు.దీనిపై సంబంధిత అధికారులు స్పందించి పాఠశాలకు వెళ్లే రోడ్డును బాగు చేయాలని అలాగే మురికి కాలువలు శుభ్రం చేయడంతో పాటు కొత్త వాటిని నిర్మించాలని కొన్ని ప్రాంతాలలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ఆయా వార్డుల ప్రజలు కోరుతున్నారు.



# బ్రతుకుతెరువు కోసం వలసలు

మొదటి పేజీ తరువాయి...



వర్షాలు సరిగ్గా పడక పంటలు పండుతాయో లేదోనని ఆవేదనకు గురవుతున్న కూలీలు తమ కుటుంబాలను పోషించుకోవడం కోసం పోటీపడి మరీ మండలాలు, జిల్లాలు దాటి పక్క రాష్ట్రాలకు కూలీకోసం వెళ్లక తప్పడంలేదు.పొట్టకూటికోసం ఇబ్బంది పడుతున్న కూలీలకు రోజుకు 500నుండి 800 వరకు కూలీ లభిస్తుందని ఆశతో కూలి పనులకు వెళుతున్నారు.కానీ కూలీ పనులకు ఆటోల్లో,డిసిఎంలలో కిక్కిరిసి వెళ్లడంతో ప్రమాదం పొంచి ఉంది.కూలీ పనికి తీసుకెళ్లే రైతు తన వద్దనుండి లేదా కూలీల గ్రామాలనుండి ఆటోలను,డిసిఎంలను మాట్లాడుకుని కూలీలను తరలించుకుంటున్నారు. మండలంలోని అనేక గ్రామాలలో ఇదే పరిస్థితి కొనసాగుతోంది.ఉదయం కూలీకి వెళ్లిన కూలీలు తిరిగి రాత్రైతే కానీ ఇంటికి చేరుకునే పరిస్థితిలేదు.ఆల్మట్టి ప్రాజెక్టు నుండి శ్రీశైలం ప్రాజెక్టు వరకు వరద ప్రభావం పెరిగి శ్రీశైలం నిండటంతో సోమవారం సాగర్‌కు కొన్ని గేట్లను ఎత్తి నీటిని విడుదల చేశారు. దీంతో రైతుల్లో ఆశ చిగురించింది.ఇక కూలీల వలసలు కూడా తగ్గుతాయని చెప్పవచ్చు.ఏదిఏమైనప్పటికీ ఈ వలసలు పూర్తిగా ఆగిపోవాలంటే మండలంలో వరి నాట్లు మొదలు కావాల్సిందే.ఇప్పటికే ముమ్మరంగా నార్లు పోసిన రైతులు సాగునీటికోసం ఎదురు చూస్తున్నారు.

# నివృత్తి చేయడానికి దిక్కెవరూ

మొదటి పేజీ తరువాయి...

యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇటువంటి సంఘటనలు అనేక తప్పిదాలు దొర్లినాయి. లోన్ మంజూరు సందర్భంలో బ్యాంకు ఖాతాలో ఒక వివరాలు, పాస్‌పుస్తకం, ఆధార్‌లో ఆధార్ వివరాలు వేరువేరుగా ఉండడంతో పాటు రుణమాఫీ జాబితాలను ప్రభుత్వానికి పంపించే సందర్భంలో రైతు ఆధార్ నెంబర్‌లను నమోదు చేయాల్సిన బ్యాంకర్లు, పొరపాటున తప్పుడు ఆధార్ సంఖ్యలో నమోదు అవ్వడంతో అనేకమంది రైతులకు రుణమాఫీ అవకాశం పొందకుండా పోయారు. దొర్లిన తప్పులను సవరణలు చేయడానికి అటు వ్యవసాయ శాఖకు, ఇటు రుణాలు ఇచ్చిన బ్యాంకర్లకు ఎడిట్ ఆప్షన్ ఇవ్వకుండానే ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అర్హత ఉండి రుణమాఫీ జాబితాలో చోటు దక్కని గ్రామీణ ప్రాంతాల్లోని బక్కచిక్కిన పేద రైతులు ప్రభుత్వం మంజూరు చేసిన రుణమాఫీ జాబితాలో చోటు కల్పించాలని కోరుతూ కుప్పలు, తెప్పలుగా వ్యవసాయ శాఖ అధికారులకు క్షేత్రస్థాయిలో దరఖాస్తులు చేసుకుంటున్నారు. తెల్లకాగితాలపై దరఖాస్తులు తీసుకుంటున్నారే తప్ప రైతుల రుణమాఫీలో దొర్లిన తప్పులను ఎప్పుడు ఎలా పరిష్కారం చూపుతారో స్పష్టమైన హామీని ఇవ్వకపోతుండడంతో క్షేత్రస్థాయిలోని వ్యవసాయ రైతాంగం దిక్కుతోచని సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నారు. రుణమాఫీ ప్రక్రియ ప్రారంభమై పది రోజులు గడిచిపోతున్నా దొర్లిన తప్పులను ఎక్కడ ఎవ్వరూ ఎడిట్ చేయాలో స్పష్టమైన ఆదేశాలు జారీ చేయకపోవడంతో క్షేత్రస్థాయిలోని అధికారులు నిర్లక్ష్యమైన సమాధానాలు చెప్తూ దాటవేసే దోరణి అవలంభిస్తున్నారనే ఆరోపణలు బాగానే వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా .. యాదాద్రి భువనగిరి జిల్లాలో 20 సహకార సంఘాల్లో 17,709 మంది రైతులకు రుణమాఫీ జాబితాలో చోటు దక్కాల్సి ఉండగా లక్షలోపు ఉన్న 12,975 మందిరైతులకు గాను 6232 లక్షల నిధులు మాఫీ కావాల్సి ఉండగా, కేవలం 6735 మంది రైతులకు గాను రూ.31,65,43,735లు రైతుల అప్పు ఖాతాలో జమ చేశారు. వాస్తవంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో 117 సహకార కేంద్రాల్లో 72,513 మంది రైతులకు గాను 31,655 మంది రైతులకు మాత్రమే రుణమాఫీ జాబితాలో చోటు దక్కింది. ఆలేరు నియోజకవర్గంలో 9215 మంది రైతులకు గాను 5118కోట్లు, భువనగిరి నియోజకవర్గంలో 16,444 మంది రైతులకు గాను 63.45కోట్లు తుంగతుర్తి నియోజకవర్గంలో 3090 మంది రైతులకు గాను 21.71కోట్లు, మునుగోడు నియోజకవర్గంలో 4990 మంది రైతులకు గాను 27.70కోట్లు, నకిరేకల్ నియోజకవర్గంలో 2744 మంది రైతులకు గాను 14.14కోట్ల నిదులను ఈ నెల 22 లోపు రైతుల ఖాతాల్లో జమ చేశారు. ఇదిలా ఉండగా యాదాద్రి భువనగిరి జిల్లాలో రైతుల కుటుంబాలకు సంబంధం లేని రైతుల వివరాలు నమోదు చేయడంతో తొలిదశలో మాఫీ ప్రయోజనం పొందాల్సిన కుటుంబాల్లో పొరపాటున నమోదు కావడంతో బాధిత కుటుంబాలు నెత్తి నోరు బాదుకుంటున్నారు. మరో రెండు, మూడు రోజుల్లో 1,50వేల లోపు పంట రుణాలు పొందిన రైతుల ఖాతాలో రుణమాఫీ నిధులను జమ చేసే ప్రక్రియకు కసరత్తులు చేస్తున్నా లక్షలోపు సాంకేతిక కారణాలతో రుణమాఫీ జాబితాలో ప్రయోజనం పొందని రైతులకు ప్రయోజనం కల్పించకుండా ముందుకెళ్లే క్షేత్రస్థాయిలో నుంచి అన్నదాతల నుంచి ప్రభుత్వం అనేక విమర్శలను మూటకట్టుకునే వాతావరణం గ్రామాలలో కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అర్హత ఉండి రూ.1లక్షలోపు రుణమాఫీ పొందని రైతుల సమస్యలను పరిష్కరించడంతో పాటు రేషన్‌కార్డులు లేక ప్రయోజనం పొందని రైతు కుటుంబాలకు బాసటగా నిలిచి లక్ష పైలోపు రుణాల మాఫీ ప్రక్రియకు ముందడుగు వేస్తే ప్రభుత్వం ఆశించిన లక్ష్యాలను నెరవేరినట్లు అవుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో వాస్తవంగా అర్హత ఉండి ప్రయోజనం పొందని రైతుల జాబితాలను గ్రామాల వారిగా గుర్తించి వివరాలను సేకరించి సమస్య పరిష్కారానికి అటు వ్యవసాయ శాఖ, ఇటు బ్యాంకర్లు ఏ మేరకు స్పందించి సమస్య పరిష్కారానికి ఎలా తెర దించుతారో వేచి చూడాల్సిందే.

# రైతు భీమా.. అన్నదాతకు ధీమా

మొదటి పేజీ తరువాయి...

ప్రభుత్వం ఉచితంగా చేయిస్తున్న పథకం గడువు పొడిగించింది. ఇందులో భాగంగా సంవత్సరానికి కొత్తగా నమోదు చేసుకోవడంతో పాటు ప్రస్తుతం లబ్ధిదారుల వివరాల్లో మార్పులు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. అనారోగ్యం మరియు ప్రమాదవశాత్తు ఇలా ఏ విధంగా మృతి చెందినా బాధిత రైతు కుటుంబానికి రూ.5లక్షల సాయం అందజేస్తుంది. 2018 నుంచి అమలు చేస్తున్న ఈ పథకానికి అవసరమైన ప్రీమియం మొత్తం ప్రభుత్వమే చెల్లిస్తుంది. రైతు మృతి చెందితే కుటుంబ సభ్యులు స్థానికంగా ఉన్న వ్యవసాయ విస్తరణ అధికారులకు సమాచారం అందిస్తే చాలు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో విచారించి పరిహారం అందిస్తారు. అర్హులైన రైతులు వచ్చే నెల 5లోగా (ఆగస్టు5) స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారులకు దరఖాస్తులు అందజేయాల్సిన ఉంటుంది.

**మార్పులు, చేర్పులకు నేడే తుది గడువు...** నామిని పేరు రైతుల వివరాల్లో మార్పులు, చిరునామా ఆధార్ కార్డు ఫోన్ నెంబర్, బ్యాంకు ఖాతా తదితర వివరాల్లో చేర్పులు చేసుకోవాలనుకున్న వారు కూడా స్థానిక కార్యాలయాల్లో ఈనెల 30లోపు (నేడే మంగళవారం ) తుది గడువు అన్ని ధ్రువీకరణపత్రాల జిరాక్స్ కాపీలను దరఖాస్తు ఫారానికి జతచేసి అందజేయాలి.

**59ఏళ్లు దాటితే తొలగినట్లే....?**

ఈ పథకం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు ఆయా మండలాల్లోని 18 నుండి 59 ఏళ్ల రైతులు నమోదై ఉన్నారు. ఈ ఏడాది 59 సంవత్సరాలు దాటిన వారి పేర్లు భీమా నుంచి తొలగిపోనున్నాయి. 14.08.1965 నుంచి 14.08.2006 మధ్య సమయంలో జన్మించిన వారికి అవకాశం ఉంది. ఒక గుంట భూమి ఉన్న రైతుల సైతం ఈ పథకానికి అర్హులు. ఒక్కో రైతు పేరిట రూ. 3,556ల చొప్పున జీవిత భీమా సంస్థకు ప్రభుత్వం చెల్లిస్తుంది.

**ఇవీ అర్హతలు:** రైతుకు చెందిన పొలానికి సంబంధించిన పట్టాపాసు పుస్తకం కలిగి ఉండాలి. పాసు పుస్తకం 28.06.2024లోపు నమోదై ఉండాలి

– ఆధార్‌కార్డులో వయస్సు 18 నుంచి 59 సంవత్సరాలు ఉండాలి. అంటే 14.08.1965 నుంచి 14.08.2006 లోపు జన్మించి ఉన్నవారు అర్హులు

– ఎన్నిచోట్ల భూమి ఉన్నా భీమాకు మాత్రం ఒకచోటనే అర్హులు. సంబంధిత రైతులు వారే స్వయంగా కార్యాలయానికి వెళ్లి అధికారి సమక్షంలో దరఖాస్తు అందజేయాలి. పట్టాపాసు పుస్తకం ఆధార్‌కార్డు, నామినీ ఆధార్‌కార్డు ప్రతులు అందించాలి.

– గతంలో భీమా పాలసీ ఉన్నవారు తిరిగి దరఖాస్తు చేసుకోనవసరం లేదు. వ్యవసాయ శాఖతో పునరుద్ధరణ చేస్తారు.

**గడువులోగా దరఖాస్తు చేసుకోవాలి**

**- పగిడిమర్రి గిరిబాబు, మండల వ్యవసాయ అధికారి, చిట్యాల**



రైతుబంధు భీమా పథకాన్ని ఈ ఏడాదికి గడువు పొడిగించడంతో అర్హులైన రైతులు ఆగస్టు 5లోగా దరఖాస్తు చేసుకోవాలి. సవరణలు ఉన్నవారు కూడా ఈనెల 30 (నేడే మంగళవారం ) స్థానిక రైతువేదికలో ఏఈవోలను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తులో పూర్తి వివరాలు నమోదు చేయాలి. ఈ ఏడాది కొత్తగా పట్టాదారు పాసుబుక్కు పొందిన రైతులు కూడా భీమా కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

# యువతను పెడదారి పట్టిస్తున్న పాలక వర్గాలు

ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర

*నల్లగొండ అర్బన్, జులై 29. ప్రభాతవార్త :*

దేశంలోని పాలక వర్గాలు ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ నిరుద్యోగ సమస్యను పంచి కులాల, మతాల, ప్రాంతాల పేరుతో రెచ్చగొడుతూ యువతను పెడదరి పట్టిస్తున్నారని ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర అన్నారు. సోమవారం ఏఐవైఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కోటాను కోట్ల యువ మెదస్సు కలిగిన మనదేశంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలేక యువత పెడదరి పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. టెర్రరిస్టులుగా, డ్రగ్స్, గుంజాయికి బానిసలుగా మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బిజెపి, ఎన్నికల మేనిఫెస్టోలో సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాల కల్పన ఉత్తిమాటేనని ఆరోపించారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టుల భర్తీకి ప్రభుత్వం పారదర్శకంగా పరీక్షలు నిర్వహించి నియామకాలు చేపట్టాలని అన్నారు. ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ యువతకు ఉపాధి కల్పన కోసం జిల్లాలో నూతన పరిశ్రమలను





నెలకొల్పాలని స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లాకు స్కిల్ డెవలప్మెంట్ కేంద్రన్ని నెలకొల్పి శిక్షణలు ఇవ్వాలని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై యువత దృష్టి పెట్టాలని వాటి పరిష్కారం కోసం ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు షరీఫ్, అన్నిమల్ల నవీన్, గద్దం నవీన్, మల్లేష, బండారు శంకర్, కొండల్, మహేష్, సతీష్, పులకరం ఆంజనేయులు, కట్కూరి లింగస్వామి, కొండ్రెడ్డి సాయి, దశరథ గోస్కొండ మల్లేష్ రాజు, స్వామి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## అనారోగ్యంతో ఆంబోతు మృతి

*పెన్‌పహాడ్,29జూలై,ప్రభాతవార్త:*



అనారోగ్యానికి గురై ఆంబోతు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఓ రైతు పొలంలో మృతి చెందినట్లు తెలిపారు. కాగా గత వారం రోజులుగా అనారోగ్యానికి గురైనట్లు సమాచారం. ఈ ఆంబోతు గ్రామానికి చెందినది కాక పోయినప్పటికీ గ్రామానికి ఎటువంటి కీడు రాకూడదని గ్రామ ప్రజలు అంతా కలిసి ఘనంగా గ్రామంలో ఊరేగింపు నిర్వహించి అంత్యక్రియలు చేశారు.

## పట్టుబడిన దొంగ... కోర్టుకు రిమాండ్

*నేరేడుచర్ల జూలై 29 ప్రభాతవార్త*



పలు కేసుల్లో నిందితుడిగా పట్టుబడిన దొంగ సంపంగి రవి (28)ని అరెస్ట్ చేసి కోర్టుకు రిమాండ్ చేసినట్లు నేరేడుచర్ల ఎస్ఐ రవి ఠదర్ నాయక్ సోమవారం సాయంత్రం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మల్కాజ్‌గిరి జిల్లా మేడిపల్లి మండలానికి చెందిన సంపంగి రవి ఈనెల 28న నేరేడుచర్లలోని ఆర్టిసి బస్సు ఎక్కుతున్న మహిళ సంచిలో నుండి పర్సు దొంగతనం చేసి పట్టుబడ్డాడు. నిందితుడి నుంచి దొంగిలించబడిన సొత్తును స్వాధీనం చేసుకొని హుజూర్‌నగర్ కోర్టుకు రిమాండ్ చేసినట్లు తెలిపారు. ఇతనిపై పలు స్టేషన్లలో 11 కేసులు ఉన్నాయని జైలుకు కూడా వెళ్లి వచ్చాడని తెలిపారు.

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం

*కోదాడ ప్రభాతవార్త:*



పట్టణంలోని శ్రీమన్నారాయణ కాలనీలో గల బీసీ వసతిగృహం సమీపంలో గుర్తు తెలియని మృత దేహం లభ్యమైనట్లు పట్టణ సిఐ రాము సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మృతునికి 50 నుండి 55 సంవత్సరాల వయస్సు ఉంటుం దన్నారు. మృత దేహాన్ని గుర్తించిన వారు పట్టణ పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని ఆయన కోరారు.

## ఘనంగా చౌగోని నాగరాజు జయంతి వేడుకలు

నివాళులర్పించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

*కట్టంగూర్, జూలై 29,ప్రభాతవార్త*



మండలంలోని అయిటిపాముల గ్రామపంచాయతీ పరిధిలోని రహూల్‌గూడెంనకు చెందిన దివంగత కానిస్టేబుల్ చౌగోని నాగరాజుగౌడ్ 41వ జయంతి వేడుకలను సోమవారం అయిటిపాములలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నాగరాజుగౌడ్ విగ్రహానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, మాజీ జడ్పీటిసి మాద యాదగిరి, నాయకులు బెజవాడ సైదులు, మిట్టపల్లి శివశంకర్, మర్రి రాజు, గోశిక అంజన్‌కుమార్, రెడ్డిపల్లి వీరస్వామి, ముత్యాల లింగయ్య, ఐతగోని సైదులుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గజ్జి వీరయ్య మృతికి ఎమ్మెల్యే వీరేశం సంతాపం

*కట్టంగూర్,జూలై 29,ప్రభాతవార్త*

మండలంలోని పందెనపల్లికి చెందిన గజ్జి వీరయ్య అనారోగ్యంతో మృతిచెందడంతో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సంతాపం వ్యక్తంచేశారు.సోమవారం ఎమ్మెల్యే వీరేశం సందర్శించి మృతునికి నివాళులర్పించి కుటుంబసభ్యులను ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట మాజీ జడ్పీటిసి మాద యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, గజ్జి రవి, నాయకులు మిట్టపల్లి శివశంకర్, మర్రి రాజు, గోశిక అంజన్‌కుమార్, రెడ్డిపల్లి వీరస్వామి, ముత్యాల లింగయ్య, ఐతగోని సైదులుగౌడ్ తదితరులు ఉన్నారు.

మామిడి తిరుపతయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం... మండలంలోని అయిటిపాములకు చెందిన మామిడి తిరుపతయ్య అనారోగ్యంతో మృతిచెందడంతో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్ సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అందజేసిన రూ.పదివేలను తిరుపతయ్య కుటుంబానికి అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచి బెజవాడ సరోజనసైదులు, మాజీ ఉపసర్పంచి ముత్యాల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాలపై అవగాహన అవశ్యం

కట్టంగూర్ ఎస్ఐ నన్నెపంగ శ్రీను

*కట్టంగూర్, జూలై 29,ప్రభాతవార్త*



సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగివుండాలని కట్టంగూర్ సబ్ ఇన్‌స్పెక్టర్ నన్నెపంగ శ్రీను పేర్కొన్నారు. సోమవారం మండలకేంద్రంలోని అండర్‌పాస్ వద్ద గ్రామస్తులకు, యువతకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ మొబైల్ లలో అనవసరపు యాప్‌లను డౌన్లోడ్ చేసుకోవద్దని, ఎవరికి కూడా ఓటిపిలను తెలియ జేయవద్దన్నారు. అపరిచిత వ్యక్తులకు తమ పాస్ వర్డులను, ఓటిపిలను తెలుపొద్దన్నారు. ఎఎస్ఐ వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ బి.వెంకన్న, కానిస్టేబుల్ శంకర్, సైదులు, గ్రామస్తులు గద్దపాటి దానయ్య, పోగుల చంద్రయ్యగౌడ్, కానుగు లింగయ్య, చెవుగోని శంకర్, ఈసం లింగయ్య, కాపుగంటి నరేష్, అయితగోని సైదులు, కడవేరు మల్లి ఖార్జున్, కానుగు లక్ష్మీనారాయణ, యర్కల శ్రీనివాస్, పాల్గొన్నారు.

## ప్రజల పక్షాన సీపీఐ రాజీలేని పోరాటం

సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా

*డిండి, జూలై 29,ప్రభాతవార్త*

ప్రజల పక్షాన సీపీఐ రాజీలేని పోరాటం చేస్తుందని నమ్మిన సిద్ధాంతం కోసం గ్రామాలల్లో కార్యకర్తలు ఇప్పటికి ఎప్పటికి ఎర్ర జండాను ఎగరవేస్తారని పేదల పక్షాన ఎర్రజండా ఎగురుతుందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి మండలంలోని ఎర్రగుంటపల్లి గ్రామ శాఖ నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న, ఆవిర్భవించిన సీపీఐ అధికారంలో లేకున్నా ప్రజా సమస్యలే ప్రధాన ఏజండగా నిరంతరం ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వాలపై పోరాటం చేస్తున్న కమ్యూనిస్టు పార్టీకి ఆదరణ ఎప్పటికి తగ్గదానికి బూర్జువా రాజకీయాల పార్టీల మాటల్లో పడి ప్రజలు యువత మోసపోకుండా ప్రజల కష్టాల్లో భాగమై కొట్లాడే కమ్యూనిస్ట్ పార్టీలోకి ప్రజలు, యువత, విద్యార్థి లోకం రావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వీలైనంత త్వరగా నూతన రేషన్ కార్డులు,పెన్షన్ లు, రైతు భరోసా ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు తూం బుచ్చిరెడ్డి, మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి, సహాయ కార్యదర్శి బొల్లె శైలేష్,నూనె వెంకటేశ్వర్లు, పల్లా రంగారెడ్డి,శాఖ సహాయ కార్యదర్శి కదారి శ్రీను,యాసాని అల్వాల్ రెడ్డి,జింకల అంజయ్య, చెన్నారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## శాసనమండలి చైర్మన్ గుత్తా, మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

*డిండి, జూలై 29,ప్రభాతవార్త*



డిండి మండలం కామేపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీపీ సలహాదారు,సినియర్ నాయకులు మాధవరం జనార్ధన్‌రావు గారి తల్లి మాధవరం వెంకటమ్మ మృతి బాధాకరమని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం మాధవరం వెంకటమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యాసాగర్‌రావు, టీవీఎన్ రెడ్డి,దొంతినేని వెంకటేశ్వరరావు,ఉప్పుగంటి ప్రశాంత్ రావు, రాఘవేందర్‌రావు, పెర్వాల జంగారెడ్డి,కుటుంబ సభ్యులు మాజీ ఎంపీపీ సునీత జనార్ధన్‌రావు దంపతులు,బంధువులు పాల్గొన్నారు.




## కార్యవర్గం ఎన్నిక

*నడిగూడెం,జూలై29,ప్రభాతవార్త :*



నడిగూడెంలో నూతన ఫాస్టర్స్ ఫెలోషిప్ ఎన్నిక యేసుక్రీస్తు ఆశీర్వాద మందిరంలో సోమవారం జరిగింది. అధ్యక్షుడిగా, కాసాని యేసురత్నం, వర్కింగ్ ప్రెసిడెంట్ బాలసుబ్రహ్మణ్యం, జయరాజు, ప్రధాన కార్యదర్శి రాజు కుమార్, ఉపాధ్యక్షుడు జ్ఞానరత్నం, ట్రెజరర్ కాసాని గోపినాథ్, కార్యవర్గ సభ్యులు జాన్‌మార్క్, జాబీజు, జాన్‌వెల్లీ, సుధాకర్‌లను ఎన్నుకున్నారు. కోదాడ ఫోర్ కమిటీ అధ్యక్షుడు కుమార్, అబ్రహం, ప్రభుదాస్, శ్రీనివాస్ గౌడ్, రాజేష్, నేహమ్యా, సుందర్‌రావు ఆధ్వర్యంలో ఈ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

## కార్మికులకు అండ ఏఐటీయుసీ జెండా

*కోదాడ ప్రభాతవార్త:*




ఏఐటీయూసీ కార్మికులకు ఎల్లవేళలా అండగా ఉంటుందని ఆ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఏఐట ీయూసీ కార్యాలయంలో జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశంలో ముఖ్యఅతిధిగా పాల్గొని ఆయన మాట్లాడారు. నవ సమాజ నిర్మాణంలో కార్మికుల పాత్ర తప్పనిసరిగా ఉండాలన్నారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ప్రజా కార్మిక సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని, దేశంలో ఏ వర్గ ప్రజలు సుఖసంతోషాలతో లేరని, ఇలాంటి మతోన్మాద బీజేపీని తరిమి కొట్టాలని రానున్న రోజుల్లో గెరిల్లా పోరాటాలకు కార్మికులు సిద్ధంగా ఉండాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాసరావు, పోతురాజు సత్యనారాయణ, ఎస్‌కె.లతీఫ్, గుగులోతు రాజారాం, టి.సుధాకర్ రెడ్డి, జీవి రాజు, ఎస్.రాఘవరెడ్డి, నిమ్మల ప్రభాకర్, జెట్టి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ నీటిని విడుదల చేయాలి

### -లిఫ్టులను ప్రభుత్వమే నిర్వహించాలి

*మునగాల ప్రభాతవార్త:*

నాగార్జునసాగర్ ఎడమ ప్రధాన కాలువ ఆయకట్టుకు, నీటిని విడుదల చేయాలని, నాగార్జునసాగర్ ప్రాజెక్టులో అంతర్భాగమైన ఎత్తిపోతల పథకాలు మరమ్మతులను పూర్తిస్థాయిలో చేపట్టి ప్రభుత్వమే నిర్వహించాలని సిపిఎం సూర్యాపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెదరమెట్ల వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం కొక్కిరేణిలో శంబయ్య అధ్యక్షతన జరిగిన సీపీఎం శాఖ సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా మాట్లాడుతూ.. ప్రభుత్వం లిఫ్టల నిర్వహణ చేపట్టినట్లయితేనే రైతుల ఇబ్బందులు తొలగుతాయన్నారు. గతంలో సాగర్ నీటి రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. విడుదల చేసే నీటిని లిఫ్టుల ద్వారా పంట పొలాలకు అందించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో సీపీఎం శాఖ కార్యదర్శి నందిగామ సైదులు, నాయకులు ఏం సైదులు, లింగయ్య, వెంకన్న, బ్రహ్మం, సైదులు, గురుమూర్తి, శేషగిరి, హుస్సేన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




## కళ్యాణ మండప నిర్మాణానికి విరాళం

*నడిగూడెం,జూలై29,ప్రభాతవార్త :*



మండల కేంద్రమైన నడిగూడెం శ్రీకోదండ రామస్వామి దేవాలయానికి అనుబంధంగా నిర్మిస్తున్న కళ్యాణ మండప నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి సోమవారం విరాళం ప్రకటించారు. హుజూర్‌నగర్‌కు చెందిన చుడపనూరి శేఖర్, విజయలక్ష్మి దంపతులు రూ.25,120లు జగన్‌మోహన్‌రావు, ఝాన్సీ దంపతులు రూ.10,116లు, ఓరుగంటి నాగేశ్వరరావు, రాజ్యలక్ష్మి దంపతులు రూ.1,116లు, విరాళంగా అందజేసినట్లు కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటరత్నం, వెంకటేశ్వర్లు, దయాకర్ తెలిపారు. దాతలు ముందుకు వచ్చి కళ్యాణమండప నిర్మాణానికి విరాళాలు అందజేయాలని కోరారు.

## సీపీయం నాయకుడి మృతికి సంతాపం

*నడిగూడెం,జూలై29,ప్రభాతవార్త :*



మండల కేంద్రమైన నడిగూడెంకు చెందిన సీపీయం సీనియర్ నాయకులు గుండ్లపల్లి నాగేశ్వరరావు సోమవారం మృతిచెందడం పట్ల ఆ పార్టీ నాయకులు సంతాపం ప్రకటించారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందారు. నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో సీపీయం పార్టీ పటిష్టతకు ప్రజా ఉద్యమాల్లో కృషి అయిన పాత్ర పోషించారు. ఆయన మృతి పార్టీకు తీరని లోటని అన్నారు. సీపీయం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, సీపీయం నాయకులు నాగేశ్వరరావు పార్థివదేహంపై పార్టీ జెండాను కప్పి సంతాపం ప్రకటించి మృతిని కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. సీపీయం నాయకులు బెల్లకొండ సత్యనారాయణ, సైదా, సుధాకర్‌రెడ్డి, సీతారామిరెడ్డి, శేఖర్‌రెడ్డి, లతీఫ్‌బాబు, వీరాంజనేయులు, వెంకన్న, కృష్ణయ్య, తదితరులు సంతాపం ప్రకటించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేశ్వరరావు మృతి బాధాకరమని అన్నారు. మండల ప్రధాన కార్యదర్శి ఏపూరి సుధీర్, నాయకులు ఎలక రామిరెడ్డి, నాగభూషణం, విజయ్, దినేష్, వంశీ, రాజీవ్, తదితరులు నాగేశ్వరరావు మృతికి సంతాపం ప్రకటించి నివాళులు అర్పించారు.

## నేటి నుంచి రెండవ విడత రుణమాఫీ

*నడిగూడెం,జూలై29,ప్రభాతవార్త :*

మొదటి విడతగా రూ.లక్ష రుణమాఫీ చేసిన ప్రభుత్వం రెండవ విడతలో రుణమాఫీ నేటి నుంచి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. నేడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైద్రాబాద్‌లో రెండవ విడత రుణమాఫీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఆ తరువాత అధికారులు రూపొందించిన అర్హులైన రైతుల ఖాతాల్లో రుణమాఫీ సొమ్ము జమ కానుంది. మొదటి విడతగా మండలంలో 2007ల మందికి రుణమాఫీ జరిగింది. రెండో విడతలో రుణమాఫీ అయ్యే రైతుల వివరాలను సేకరించి అధికారులు సిద్ధంగా ఉంచారు. ఈ మేరకు ఆయా బ్యాంకులకు రైతుల వివరాలను పంపారు. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఆగష్టు 15లోపు రూ.2లక్షల రుణమాఫీ జరిపి తీరుతుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూతుకూరి వెంకట్‌రెడ్డి అన్నారు. రైతులకు ఇచ్చిన మాట నిలుపుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని వ్యవసాయ రంగాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు.

## 31 అసెంబ్లీ ముట్టడిని జయప్రదం చేయండి

**మునగాల ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుతన్వం ఎన్నికల సమయంలో విద్యార్థులకు నిరుద్యోగులకు న్యాయం చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో విద్యార్థులను, యువకులను అన్యానికి గురిచేసిందని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి అన్నారు. మునగాల మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ విద్యారంగాన్ని మొత్తం నిర్వీర్యం చేసిందన్నారు. గత 6 ఏళ్లుగా రూ.8వేల కోట్లపైన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారలు. ఇప్పటికీ సర్కార్ చెల్లించకుండా సమయాన్ని వృధా చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పీడిఎస్‌యు నాయకులు వినయ్, మహేష్, పవన్, నవీన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## అసంఘటితరంగం కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు కల్పించాలి

### -ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి జి.రామయ్య డిమాండ్

*నేలకొండపల్లి, జూలై 29 ప్రభాతవార్త:*

అసంఘటితరంగం కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు కల్పించాలని ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి జి.రామయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఐఎఫ్‌టియు అనుబంధ తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం నాలుగవ మహసభ సోమవారం నేలకొండపల్లి లోని వ్యవసాయ మార్కెట్ ఆవరణ లోని మాదాసి శ్రీను ప్రాంగణం నందు జరిగింది. తొలుత స్దానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి భవన నిర్మాణ కార్మికులు బయలుదేరి పిఎస్ఆర్ సెంటర్ మీదుగా వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. ఐఎఫ్‌టియు జిందాబాద్, భవన నిర్మాణ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి, భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందచేయాలని వారు నినాధాలు చేస్తూ డిమాండ్ చేసారు. ఈ మహసభలను పురస్కరించుకుని సభా ప్రాంగణం వద్ద ఐఎఫ్‌టియు అరుణ పతాకాన్ని సంఘం మండల అధ్యక్షుడు షేక్.యాకూబ్‌హుస్సేన్




ఎగురవేసారు. అనంతరం జరిగిన మహసభలో ముఖ్యఅతిధి జి.రామయ్య మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడి ప్రభుత్వం కార్మికవర్గం ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మికుల హక్కులను బహుళజాతి కంపెనీలకు తాకట్టు పెట్టిందని ఆయన విమర్శించారు. దేశంలో 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా మారుస్తూ కార్మికులను కట్టుబానిసలుగా తయారు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. సిపిఐఎంఎల్ మాస్‌లైన్ పాలేరు డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య, ఐఎప్‌టియు పాలేరు ఏరియా కార్యదర్శి పగిడికత్తుల రామదాసు మాట్లాడుతూ అసంఘటితరంగ కార్మికులు ఐక్య ఉద్యమాలు చేపట్టడం ద్వారానే కార్మికుల హక్కులు సాధించుకోవచ్చునని వారు చెప్పారు. సభ




అనంతరం, 9మందితో కూడిన మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటీ అధ్యక్షుడుగా షేక్.యాకూబ్‌హుస్సేన్, ప్రధాన కార్యదర్శిగా పెరుమాళ్ళ పిచ్చయ్య, ఉపాధ్యక్షులుగా దాసరి వంశీ, కోశాధికారిగా నవీలే శ్రీనివాసులు, సహయ కార్యదర్శిగా సట్టు శ్రీను, అయిదుగురు కార్యవర్గ సభ్యులతో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు గోసు పుల్లయ్య, పేరబోయిన వెంకన్న, నాయకులు శీలం లెనిన్, రాజపుత్ర జనార్ధన్‌సింగ్, లక్కం మంగయ్య, సిఐఐఎంఎల్ మాస్‌లైన్ నేలకొండపల్లి మండల కార్యదర్శి చిర్రా బిక్షం, నాయకులు కర్లపూడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పౌరోహిత్యంలో అంతర్జాతీయ పురస్కారం

నార్కట్‌పల్లి, జూలై 29 (ప్రభాతవార్త)

అర్చకపౌరోహిత్యరంగంలో విశిష్ట సేవలందించడంతో పాటు సాహిత్య పరంగా పద్య పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మండ్ర గ్రామానికి చెందిన డా॥ఉత్తరపల్లి నరసింహాచార్యులకు అంతర్జాతయ పురస్కారాలు లభించాయి.పద్మభూషణ్ గుర్రం జాషువా మరియు సేవారత్న నంది అవార్డులు ఐఎస్ఓ గుర్తింపు పొందిన అతిపెద్ద అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం పద్మభూషణ్ గుర్రం జాషువా 53వ వర్ధంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తెనాలిలో ఎన్టీఓ కళ్యాణ మండపంలో నిర్వహించిన పద్య రచనా, పద్యాల పోటీ, ఏకపాత్రాభినయం మరియు వివిధ సేవా రంగాలలో విశిష్ట సేవలందించిన వారికి అవార్డులు ప్రధానం చేశారు.కార్యక్రమంలో భాగంగా ఉత్తరపల్లి నరసింహాచార్యులుకు పద్య పోటీలలో పద్మభూషణ్ గుర్రం జాషువా అవార్డు మరియు అర్చక పురోహితంలో సేవారత్న నంది అవార్డులు లభించాయి.కార్యక్రమంలో అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ డా॥పెద్దింటి మోహన్, కార్యవర్గ సభ్యులు జి.ఎస్.రాజు, డా॥సుజాత, అక్షయ స్వామి సాంస్కృతిక సేవా సమితి చైర్మన్ కత్తెర హరికృష్ణ, మనం ఫౌండేషన్ చైర్మన్ డా॥కె.చక్రవర్తి, జ్ఞానసుందర్ రావు, జాషువా సాంస్కృతిక సాహితీ సంస్థ డా॥జి.శ్రీరామలింగారెడ్డి, డా॥దీక్షుల సుబ్రహ్మణ్యం, అమ్మిరెడ్డి రజిని, అరాధ్యుల ఆదినారాయణ, రంగశెట్టి రమేశ్, కొత్తపేట నరసింహచారి, శ్రీజి విజయారావు, ప్రముఖులు అవార్డు గ్రహీతలు, ప్రేక్షకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.తమ తోటి అర్చకులకు ఇటువంటి అవార్డు రావడం పట్ల మండల అర్చకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.



# కంపెయింగ్ సెక్రటరీగా గణేష్

చిట్యాల, జూలై 29, (ప్రభాతవార్త):

కాంగ్రెస్ పార్టీ కాంపెయింగ్ జిల్లా కార్యదర్శిగా చిట్యాల పట్టణానికి చెందిన గంగాపురం గణేష్‌ను నియమిస్తున్నట్లు కాంపెయింగ్ కమిటి జిల్లా అధ్యక్షుడు పొలగాని వెంకటేష్ గౌడ్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గంగాపురం గణేష్ మాట్లాడుతూ పార్టీ అభ్యున్నతికి సహకరిస్తానని, తన నియామకానికి సహకరించిన జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్‌రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, సంగం రాష్ట్ర కోఆర్డినేటర్ వనమాల రమేష్‌నేత, చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్ పట్టణ అధ్యక్షుడు జడలు చిన్నమల్లయ్య యాదవ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.



# లక్ష్మణ్ మృతి పట్ల సంతాపం తెలిపిన మాజి ఎంపిపి

నార్కట్‌పల్లి, జూలై 29 (ప్రభాతవార్త



మండలంలోని అమ్మనబోలు గ్రామానికి చెందిన బాసాని లక్ష్మణ్ గుండె పోటుతో అకాల మరణం చెందారు.ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ మాజి ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.పరామర్శించిన వారిలో బద్దం రాంరెడ్డి, చిరబోయిన కుమార్, రవీందర్ రెడ్డి, మేకల కరుణాకర్ రెడ్డి, కట్టంగూరు సత్తయ్య, గిరి తదితర నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మృతునికి నివాళులు అర్పించిన చిరుమర్తి

నార్కట్‌పల్లి, జూలై 29 (ప్రభాతవార్త

మండలంలోని అమ్మనబోలు గ్రామానికి చెందిన బాసాని లక్ష్మణ్ గుండెపోటుతో అకాల మరణం చెందిన విషయం తెలుసుకున్న మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.సోమవారం ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆయన వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు నివాళులు అర్పించారు.



# పలువురు నేతల పరామర్శ

నార్కట్‌పల్లి, జూలై 29 (ప్రభాతవార్త



అమ్మనబోలు గ్రామానికి చెందిన బాసాని లక్ష్మణ్ గుండెపోటుతో అకాల మరణం చెందడంతో ఆయన నివాళులు అర్పించ డానికి పలువురు నాయకులు తరలి వచ్చారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సట్టు సత్తయ్య లక్ష్మణ్ మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఆయన వెంట స్థానిక నాయకులు బోడ శంకర్, జక్కా మురళి, గౌలికర్ శ్రీను తదితరులు లక్ష్మణ్ మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# సబ్బండ వర్గాల ప్రజలను నిర్లక్ష్యం చేసిన ప్రభుత్వం

నార్కట్‌పల్లి, జూలై 29 (ప్రభాతవార్త



ప్రజల ఆశలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా నీళ్ళు చల్లినట్లుగా ఉందని, సబ్బండ వర్గాల ప్రజలను బడ్జెట్‌లో పూర్తిగా నిర్లక్ష్యం చేశారని బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు నడింపల్లి నరేష్ అన్నారు.బడ్జెట్‌కు ఏమాత్రం దిశానిర్దేశం లేదని , దళిత బంధు, గౌరెల పథకాలకు పూర్తిగా చరమగీతం పాడారని ఆరోపించారు.రైతులకు కూడా పెద్దగా ఆశించిన విధంగా లేదని అన్నారు.తాము మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా మహిళలకు రూ.2500 మహాలక్ష్మి పథకాన్ని గాలికి వదిలేశారని, విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు, నిరుద్యోగులకు రూ.4వేల భృతి కూడా ఆశ లేకుండా పోయిందని వాపోయారు.




# పెరుమాళ్ల కుటుంబానికి దైద పరామర్శ

నకిరేకల్, జూలై 29,(ప్రభాతవార్త



మండలంలోని మంగళపల్లికి చెందిన కా ంగ్రెస్‌పార్టీ కార్యకర్త పెరుమాళ్ల వెంకటయ్య ఇటీవల మృతిచెందడంతో సోమవారం జరిగిన దశదిన కర్మలో టిపిసిసి నాయకులు దైద రవీందర్ పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా కుటుంబసభ్యులను ఓదార్చారు.

# లింగయ్య మృతదేహానికి ఏఎంసి మాజీ చైర్మన్ కాటం నివాళి

చిట్యాల రూరల్, జూలై 29, (ప్రభాతవార్త):



చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన పొట్లపల్లి లింగయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వ్యవసాయ మార్కెట్ కమిటి (ఏఎంసి) మాజీ చైర్మన్ కాటం వెంకటేశం ఆపార్టీ నాయకులతో కలిసి సోమవారం మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. నివాళులర్పించిన వారిలో నాయకులు నూతి వెంకటేష్, అరూరి తిరుమలయ్య గుండెబోయిన నర్సింహ, అరూరి శ్రీను, జెల్ల నర్సింహ, గుండెబోయిన రాజు, గుండుగోలు మహేష్ తదితరులు ఉన్నారు.

# గుత్తికోయలగూడెంలో వైద్య శిబిరం

మంగపేట జూలై29, (ప్రభాతవార్త

మంగపేట మండలంలోని కోమటిపల్లి సబ్ సెంటర్ పరిధిలో సోమవారం రేకులగూడెంలోని గుత్తికోయల గుంపులో మంగపేట వైద్యాధికారి వైశాలి ఆధ్వర్యంలో జ్వరంతో బాధపడుతున్న వారిని రక్త పరీక్షలు నిర్వహించి అదే విధంగా ఇంటింటికీ తిరిగి డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు.



రేకులగూడెంలో అక్కడ ఉన్న ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. అక్కడ ఉన్న వారితో కాచి చల్లార్చిన వడ పోసిన నీటిని త్రాగాలని సూచించారు. ఇంటి చుట్టు ప్రక్కల ఆవరణలో నీటి నిల్వ లేకుండా చూడాలని దోమలు కుట్టకుండా ఉండటానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైశాలి సూచించారు. రేకులగూడెం కార్యకర్తి పాషాతో కలిసి వీధుల్లో యాంటీబీ లార్వా స్ప్రే చేయించడం జరిగిందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రవి తేజ, ఎఎన్ఎం జయలక్ష్మి, ఆశావర్కర్లు సుజాత, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులు ఎత్తివేయాలని ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

బచ్చన్నపేట, జూలై 29 (ప్రభాతవార్త) :

తెలంగాణరాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 7.3శాతం నిధులు కేటాయించారని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బడ్జెట్‌ప్రతులను దగ్ధం చేశారు. ఈ క్రమంలో విద్యార్థిసంఘాల నాయకులు రోడ్డుపై బైఠాయించి ధర్నాచేస్తు ప్రయాణికులను అడ్డుకున్నారని ఎస్ఐ శ్వేత ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దడిగె సందీప్, ధర్మ భిక్షంలపై కక్షపూరితంగా కేసులు పెట్టారని వెంటనే ఉన్నతాధికారులు కేసులు ఎత్తివేయాలని డిమాండ్‌చేస్తూ సోమవారం రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను ఎస్ఎఫ్ఐ నాయకులు దగ్ధం చేశారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు మురళీకృష్ణ, సాగర్ మాట్లాడుతూ విద్యార్థి సంఘాల నాయకులు ప్రజాస్వామ్య బద్ధంగా విద్యార్థులకు బడ్జెట్ కేటాయింపులో తీవ్ర అన్యాయం జరిగిందని నిరసన



తెలుపుతుంటే పోలీసులు కేసులు నమోదు చేసి భయభ్రాంతులు గురిచేస్తున్నారన్నారు. తమ నిరసనల వల్ల ఎవరికి ఇబ్బంది కలగలేదని, జనగామ ఎస్‌హెచ్‌ఓకు ముందస్తు సమాచారంను రెండుసార్లు అందించారని తెలిపిన కూడా కేసునమోదు చేశారన్నారు. విద్యార్థుల కోసం న్యాయమైన డిమాండ్‌కోసం నిరసన తెలుపుతుంటే పోలీసులు కేసులు నమోదు చేయడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. పోలీసులు అధికార పార్టీకి తొత్తుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి కేసులను ఎత్తివేయాలని డిమాండ్‌చేశారు. లేనియెడల రాబోయే రోజుల్లో ఐక్యవిద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కార్యాచరణ ఏర్పాటుచేసి జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అఖిల్, ఉదయ్, ప్రశాంత్, ముఖేష్, డి.సాగర్, చరణ్‌తేజ్, అక్షయ్‌కుమార్ పాల్గొన్నారు.

## ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షులుగా మహేందర్

జనగామ టౌన్, జూలై 29 (ప్రభాతవార్త) :



ఎస్సీ సెల్ జనగామ జిల్లా అధ్యక్షులుగా గనిపాక మహేందర్‌ను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్పోరేషన్ చైర్మన్ నాగరగిరి ప్రీతమ్ నియామక పత్రం అందచేశారు. ఈసందర్భంగా గనిపాక మహేందర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఎస్సీ సెల్ జనగామ జిల్లా అధ్యక్ష పదవిబాధ్యతలు అప్పగించినందుకుగాను రాష్ట్ర ఎస్సీ సెల్ కార్పోరేషన్ చైర్మన్ నాగరగిరి ప్రీతమ్, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, జనగామ మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. అదేవిధంగా జనగామ జిల్లా సీనియర్ నాయకులు, దళితసంఘాల నాయకులకు, యూత్‌నాయకులు, ఎన్ఎస్‌యుఐ నాయకులకు తన నియామకానికి కృషిచేసిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. తనకు బాధ్యతలు అప్పగించినందున పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను జిల్లాలో అన్నిగ్రామాలకు తీసుకవెళ్లూతూ రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కృషిచేస్తానని గనిపాక మహేందర్ తెలియచేశారు.

## యువతకు ఎల్ఈడీ లైట్లు అందించిన ఎస్ఐ రాజు

లింగాలఘణపురం, జూలై 29 (ప్రభాతవార్త) :



యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని లింగాలఘణపురం ఎస్ఐ చింత రాజు అన్నారు. సోమవారం లింగాలఘణపురం మండలకేంద్రంలోని యువకులు సాయంత్రం వేళలో షటిల్ ఆడుకుంటున్న సందర్భంగా వారికి లైట్స్ కావాలని కోరగా ఎస్ఐ రాజు రూ.3వేల విలువగల ఎల్ఈడీ లైట్లను వారికి అందచేశారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ సమాజంలో నేటి యువకులు అనేక చెడు వ్యసనాలకు బానిసలుగా అవుతున్నారని, వాటికి అలవాటు కాకుండా ఉండాలని, క్రీడలతో మానసిక ఆరోగ్యంతోపాటు శారీరక ధృఢత్వంకలుగుతుందన్నారు. కానిస్టేబుల్ రాజేష్, యువకులు మల్లేశం, నరేష్, మహేందర్, మహేష్, ప్రవీన్, జగన్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు మారజోడు పరామర్శ

రఘునాథపల్లి, జూలై 29 (ప్రభాతవార్త) :



మండలంలోని వెల్ది గ్రామానికిచెందిన ముస్కు వజ్రమ్మ, గుడిపాటి రాజకుమార్ తండ్రి గుడిపాటి నర్సయ్య అనారోగ్యంతో మృతిచెందగా కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు మారజోడు రాంబాబు ఆయన పార్థీవదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అదేవిధంగా రాజ్‌కుమార్ తల్లి మరణించపట్ల వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌పెండ్లి మల్లారెడ్డి, చెంచు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలతో వచ్చే సంతృప్తి వెలకట్టలేనిది

పాలకుర్తి, జూలై 29 (ప్రభాతవార్త) :



సేవా కార్యక్రమాలతో వచ్చే సంతృప్తి వెలకట్టలేనిదని లయన్స్‌క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ కుందూరు రాజేందర్‌రెడ్డి అన్నారు. పాలకుర్తి మండలకేంద్రంలోని సోమేశ్వర ఫంక్షన్‌హాల్‌లో క్లబ్ అధ్యక్షుడు వీరమనేని సోమేశ్వర్‌రావు అధ్యక్షతన జరిగిన లయన్స్‌క్లబ్ ఆఫ్ పాలకుర్తి 24వ కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా లయన్స్‌క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ కుందూరు రాజేందర్‌రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా నూతన కార్యవర్గ అధ్యక్షునిగా మాచర్లపుల్లయ్య, కార్యదర్శిగా చిదురాల మహేందర్, కోశాధికారిగా పబ్బ సంతోష్ తదితరులతో ఏకగ్రీవంగా ఏర్పడిన కార్యవర్గంచేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కుందూరు రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ అవసరార్థులను ఆదుకునే సంస్థ లయన్స్‌సంస్థ అని, అలాగే లయన్స్ సంస్థలు సభ్యులుగా చేరి సేవాకార్యక్రమంలో పాల్గొనడం వలన వచ్చే సంతృప్తి వెలకట్టలేనిదన్నారు. అనంతరం నూతన అధ్యక్షుడు మాచర్ల పుల్లయ్య, డాక్టర్ లవకుమార్‌రెడ్డి, తమ్మెర లక్ష్మీనరసింహారావు మాట్లాడారు. కార్యక్రమంలో క్లబ్ జిల్లా కార్యదర్శి హబీబ్, రీజియన్ చైర్మన్ కల్వల భాస్కర్‌రెడ్డి, జోన్‌చైర్మన్ బజ్జూరి వేణుగోపాల్, ఎర్రబెల్లి రాఘవరావు, మంద బుచ్చిరెడ్డి, పల్లెపాటి జైపాల్‌రావు, రాపాక విజయ్, జోడు యాకన్న, వర్రె వెంకన్న, శీల చంద్రశేఖర్, పోగు శ్రీనివాస్, నంగునూరి రవీందర్, అల్లాడి వెంకన్న, చారగొండ్ల ప్రసాద్, నాగమళ్ల సోమేశ్వర్, పన్నీరు సారంగపాణి, గజ్జి సంతోష్‌కుమార్, రాపాక రమేష్, వీరమనేని వెంకటేశ్వరరావు, అబ్బాస్ అలీ, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## కళావేదిక జిల్లా జాయింట్ సెక్రటరీగా పెద్దగోని రాజు

రఘునాథపల్లి, జూలై 29 (ప్రభాతవార్త) :



తెలంగాణ కళావేదిక జనగామ జిల్లా సంయుక్త కార్యదర్శిగా రఘునాథపల్లి మండలం వెల్ది గ్రామానికిచెందిన కళాకారుడు పెద్దగోని రాజును నియమిస్తున్నట్లు తెలంగాణ కళావేదిక నిరుద్యోగ కళాకారుల రాష్ట్ర అధ్యక్షులు నకిరికంటి కిరణ్‌కుమార్ సోమవారం ఉత్తర్వులు జారీచేశారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన పెద్దగోని రాజు మాట్లాడుతూ తనపై నమ్మకంఉంచి పదవి కట్టబెట్టిన తెలంగాణ కళావేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గజవెల్లి ప్రతాప్, జనగామ జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ల ఎల్లన్నకు కృతజ్ఞతలు తెలియచేశారు.

## పదోన్నతిపై బదిలీపై వెళ్తున్న పోలీసులకు ఘనసన్మానం

పాలకుర్తి, జూలై 29 (ప్రభాతవార్త) :



పదోన్నతిపై బదిలీపై వెళ్లుతున్న పోలీసులకు పాలకుర్తి పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఘనంగా సన్మానించారు. పాలకుర్తి మండలకేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గత కొన్నిసంవత్సరాలుగా విధి నిర్వహణలో భాగంగా ఎన్నో విశిష్టసేవలు అందించి ప్రజలకు ఆపద వచ్చిందంటే తక్షణమే వారి సమస్యలు పరిష్కరించి ఉన్నతాధికారులు, ప్రజల మన్ననలు పొంది ఎన్నో ప్రశంసాపత్రాలు, అవార్డులు పొంది పదోన్నతిపై వెళ్లుతున్న హెడ్‌కానిస్టేబుళ్లు శ్రీనివాస్, యాకాంబరం, కానిస్టేబుళ్లు డి.శ్రీనివాస్, భాస్కర్, రాజేందర్, శివకుమార్, శ్రావణ్‌నాయక్, సోమేశ్వర్‌లను స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐలు సాయిప్రసన్నకుమార్, లింగారెడ్డిలు శాలువాలు, పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది నరేష్, ప్రశాంతి, యాకన్న, రాజ్‌కుమార్, కుమారస్వామి తదితర కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.


## నేటి ఛలో హైదరాబాద్‌కు తరలిరండి

బచ్చన్నపేట, జూలై 29 (ప్రభాతవార్త) :

గ్రామపంచాయతీ ఉద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని కోరుతూ ఈనెల 30న తలపెట్టిన ఛలో హైదరాబాద్‌కు ఉద్యోగులు పెద్దఎత్తున తరలిరావాలని జేఏసీ జిల్లా నాయకులు కొమురెల్లి శ్రీనివాస్, మండల నేతలు ప్రభాకర్, బాబుగౌడ్, లలిత, రాజు, నాగయ్య, శ్రీనివాస్, అన్వర్, చంద్రశేఖర్, సురేష్ కోరారు. ఈమేరకు సోమవారం వారు బచ్చన్నపేటలో మాట్లాడుతూ ప్రభుత్వం పంచాయతీ ఉద్యోగులకు న్యాయం చేయాలన్నారు. ఈవో51ని రద్దుచేయాలని, గ్రామపంచాయతీ సిబ్బంది అందరిని పర్మినెంట్‌చేయాలని, కనీస వేతనాలు అమలుచేయాలని, మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని, పీఆర్సీ పరిధిలోకి పంచాయతీ ఉద్యోగులను తీసుకరావాలని, ప్రభుత్వమే సిబ్బందికి వేతనాలను ప్రత్యేక బడ్జెట్ ద్వారా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యల సాధనకోసం ఇందిరాపార్కు వద్ద తలపెట్టిన ధర్నాకు మండలం నుంచి పెద్దఎత్తున ఉద్యోగులు తరలిరావాలని కోరారు.

## దుర్గామాత ఆలయంలో చోరీ

బచ్చన్నపేట, జూలై 29 (ప్రభాతవార్త) :



బచ్చన్నపేట మండలంలోని వీఎస్ఆర్‌నగర్ (కట్కూరు) గ్రామంలోని దుర్గామాత ఆలయంలో ఆదివారం రాత్రి దొంగలు అమ్మవారి నగలు, నగదు దొంగిలించినట్లు ఆలయ పూజారి మధు తెలిపారు. రోజువారి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం దుర్గామాత గుడికి వెళ్లి చూడగా గుడి తలుపు తాళాలు పగులకొట్టిన విషయం గమనించి గ్రామస్తులకు, బచ్చన్నపేట ఎస్ఐ సతీష్‌కు సమాచారం అందించినట్లు తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పరిశీలించి ఆలయ పూజారి చేసిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# గంజాయి మత్తుకు బానిసవుతున్న యువత

## మైనర్లు,విద్యార్థులు సైతం గంజాయి మత్తులోనే
## నియంత్రణ చర్యలు కొరవడంతో మరింత విస్తరిస్తున్న వైనం

ధర్మపురి,ప్రభాతవార్త :

గతంలో మత్తు పదార్థాల వాడకం అనేది కేవలం పెద్ద పెట్ట పట్టణాలకు మాత్రమే పరిమితం కాగా కొన్నేళ్లుగా మండల కేంద్రాలతో పాటు గ్రామీణ స్థాయిలో సైతం చాలా మంది యువకులు గంజాయికి అలవాటు పడి మత్తులో మునిగిపోతున్నారు.వివరాల్లోకి వెళితే గత కొన్ని సంవత్సరాల నుండి ధర్మపురి మండలంతో పాటు మండలంలోని చాలా గ్రామాల్లో యువకులు,మైనర్లు గంజాయితో పాటు,ఇతర మత్తు పదార్థాలకు బానిసై వారి జీవితాన్ని పాడు చేసుకుంటున్నారు.ఉన్నత పాఠశాల విద్యార్థులతో పాటు కళాశాల విద్యార్థుల్లో కొందరు మత్తు పదార్థాలకు అలవాటు పడడంతో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు,అధ్యాపకులు సైతం ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.కొందరు యువకులు రాత్రి వేళలో మత్తు పదార్థాలను సేవించి ద్విచక్ర వాహనాలపై తరచుగా అతివేగంగా వెళుతుండగా రోడ్లపై వెళ్లే ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్నారు.గంజాయికి అలవాటు పడినవారు వారి జీవితం పాడు చేసుకోవడమే కాకుండా మత్తులో ఏదైనా నేరానికి పాల్పడితే ఇతరులకు సైతం హాని జరుగుతుందని స్థానికులు చర్చించుకుంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మత్తు పదార్థాలను నియంత్రించే విషయంలో అబ్కారీ శాఖ అధికారులు,పోలీసులు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవడం లేదని స్థానికంగా విమర్శలు ఎదురవుతున్నాయి.కొన్ని రోజుల క్రితం స్థానిక పోలీసులు ధర్మపురి శివారులో గంజాయి విక్రయిస్తున్న వారి నుండి 2 కిలోలు,బురుదేశ్ పెల్లి గ్రామాల్లో మరి కొందరి నుండి 6 కిలోలు పట్టుకొని వారిని అరెస్టు చేశారు.అయినప్పటికీ ధర్మపురితోపాటు చాలా గ్రామాల్లో గంజాయి విక్రయాలు,వినియోగం కొనసాగుతున్నాయి.మత్తు పదార్థాల వినియోగం నియంత్రించేందుకు సంబంధిత అధికారులు పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని స్థానికులు చర్చించుకుంటున్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలను నియంత్రించే విషయంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తే మత్తు పదార్థాల బానిసలు వారి జీవితాలు పాడు చేసుకోవడమే కాకుండా వారి కుటుంబ సభ్యులకు,సమాజంలో ఇతరులకు కూడా ముప్పు వాటిల్లే అవకాశం ఉందని ఇట్టి విషయంలో కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.దీనికి సంబంధించి అబ్కారీ శాఖ సిఐ మహేంధర్‌సింగ్‌ను వివరణ కోరగా గంజాయి ఇతర మత్తు పదార్థాల నియంత్రణ కోసం తప్పకుండా తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.



# సెల్‌ఫోన్ పోతే ఆందోళన వద్దు

## మొబైల్ ఫోన్ పోయిన,చోరీకి గురైనా సిఇఐఆర్ అప్లికేషన్ సద్వినియోగం చేసుకోవాలి
## సెల్ ఫోన్ల రికవరీ కోసం ప్రత్యేక టీం ఏర్పాటు
## జిల్లా పరిధిలో పోగొట్టుకున్న చోరీకి గురైన 411 మొబైల్ పోన్లను బాధితులకు అందజేత
## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జిల్లాలో ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందించడానికి మొబైల్ ఫోన్ల రికవరీ కోసం జిల్లాలో ప్రత్యేక టీంను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.గత సంవత్సరం పోర్టల్ ప్రారంభమైన నాటి నుండి ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 411 ఫోన్‌లను రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగిందని,ఎవరైనా మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే సిఈఐఆర్ పోర్టల్ నందు బ్లాక్ చేసి సంబంధిత పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని సూచించారు.పోయిన లేదా చోరీకి గురైనా మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి సిఈఐఆర్ వెబ్‌సైట్ ఎంతో ఉపయోగపడుతుందని సిఈఐఆర్ వెబ్‌సైట్‌లో వినియోగదారులు



వివరాలను నమోదు చేసుకుంటే మొబైల్స్‌ని ఈపోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు.ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో సిఇఐఆర్ ఆవశ్యకతను తెలుపుతూ ప్రజలకు అవగాహన కల్పించామన్నారు.పోయిన సెల్ ఫోన్‌పట్ల అశ్రద్ద పోన్లలో ఉన్న వ్యక్తిగత ఆధారం గురించి నష్టాన్ని కాజేస్తుందన్నారు.ఇది వ్యక్తిగత సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు.అదే విధంగా ఎవరైనా సెకండ్ హాండ్ ఫోన్‌లు కొనే ముందు అప్లికేషన్‌లో అట్టి ఫోన్ యొక్క వివరాలను అనగా ఐఎమ్ఇఐ నంబర్లు నమోదు చేసి చెక్ చేసుకోవాలని తద్వారా అట్టి ఫోన్ ఆ ఫోన్ యొక్క స్టేటస్ తెలుస్తుంది అన్నారు.అదే విధంగా ఎవరికైనా సెల్‌ఫోన్లు దొరికితే సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో గాని లేదా ఆ నెంబర్ వారికి పోన్ చేసి వారికి అప్పగించాల్సిందిగా సూచించారు.

# ప్లాష్ కార్డులు గుర్తించడంలో హన్విద్ కృష్ణ నోబుల్ వరల్డ్ రికార్డు

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణానికి చెందిన సిహెచ్.భాస్కరరాజు-శ్రీదేవిల మనవడు హన్విద్ కృష్ణ నోబుల్ రికార్డు సాధించాడు. నాలుగు నెలల వయసులో ప్లాష్ కార్డ్స్‌లో గుర్తించడంలో ఈ రికార్డును నెలకొల్పగా, అతిపిన్న వయసులోనే ఈ గణత సాధించడంలో కుటుంబ సభ్యులు ఆనందంగా వ్యక్తం చేశారు.




# పొలాస పాఠశాల మరమ్మత్తులో అవకతవకలు....?

## దేవాలయానికి వెళ్లే రహదారి బురదమయం

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

పొలాస గ్రామంలో మండల ప్రాథమిక పాఠశాల మరమ్మత్తు పనులలో పలు అవకతవకలు జరుగుతున్నట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు.అధికారులకు సంబంధించిన వ్యక్తులకు మరమ్మత్తు పనులు



అప్పగించినట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు.అలాగే పొలాసకు వెళ్లే రహదారి గుండా ట్రాక్టర్ కేజి వీలు తొలగించకుండా అలానే ప్రయాణిస్తూ రహదారిని ధ్వంసం చేయడం వలన రోడ్డు గుంతలు పడి పాడైతుందని ద్విచక్ర వాహనదారులకు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు పేర్కొంటున్నారు.అలాగే పొలాస గ్రామం నుండి చెరువు గట్టు దిశగా శ్రీ పొలస్తేశ్వరస్వామి దేవస్థానం ఆలయానికి వెళ్లే దారి మొత్తం బురదమయంతో అటవైపు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రోడ్డు మరమ్మత్తు చేయాలని గ్రామస్తులు పేర్కొంటున్నారు.ఈ సమస్యపై సంబంధిత అధికారులు స్పందించాలని గ్రామస్తులు పేర్కొంటున్నా

# ఇల్లు లేని వారందరికీ ఇండ్లు ఇవ్వడం ఎమ్మెల్యే లక్ష్యం

## - మాజీ జెడ్పిటిసి గోపగోని సారయ్యగౌడ్

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

ఇల్లులేని వారందరికీ ఇల్లు ఇవ్వడమే ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు లక్ష్యం అని మాజీ జెడ్పిటిసి గోపగోని సారయ్యగౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో పాండవుల గుట్టపై నిర్మించిన డబల్ బెడ్ రూమ్ లను కాంగ్రెస్ నాయకులతో కలిసి సారయ్యగౌడ్ పరిశీలించారు.ఈ సందర్భంగా గోపగోని సారయ్యగౌడ్ మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండగా ఇంతవరకు ఈ మండలంలో ఇండ్లులేని వారికి ఇంతవరకు ఒక్కరికి కూడా ఇల్లు ఇవ్వలేక పోయింది అన్నారు. డబుల్ బెడ్ రూములు నిర్మించి పేర్లను ప్రకటించిన అప్పటి ప్రభుత్వం ఇంతవరకు ఎవరికి కూడా డబల్ బెడ్ రూములు కేటాయించలేదు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాల తర్వాత ఇల్లులేని వారందరికీ ఇండ్లు ఇవ్వనున్నారు. అందులో భాగంగా ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఆదేశాల ప్రకారం మండల కేంద్రంలో డబుల్ బెడ్ రూములు పరిశీలించడం జరిగింది అన్నారు. సుమారు 240 వరకు ఉన్న ఈ డబుల్ బెడ్ రూములకు విద్యుత్ సౌకర్యం,మంచినీటి సౌకర్యం,డ్రైనేజీ,కట్టిన డబుల్ బెడ్ రూమ్‌లకు కిటికీలు,తలుపులు,మంచినీరు అందించేందుకు వాటర్ ట్యాంకు సీసీ రోడ్లు ఇవి అన్ని చేయవలసి ఉంది అన్నారు. డబుల్ బెడ్ రూమ్‌లలో ఉన్న అసౌకార్యలను గుర్తించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయి పూర్తిస్థాయిలో డబుల్ బెడ్ రూముల్లో సౌకర్యాలు కల్పించి నిరుపేదలకు ఇండ్లు ఇచ్చేందుకు ఎమ్మెల్యే సుముఖంగా ఉన్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే ఈ అసౌర్యాలను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి నిధులు మంజూరు చేసి డబుల్ బెడ్ రూమ్‌లలో మిగిలి ఉన్న పనులు పూర్తిచేయించి ఇల్లులేని నిరుపేదలకు ఇల్లు ఇచ్చేందుకు రూపకల్పన చేయడం జరుగుతుంది అన్నారు. నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గాజనవేన సదయ్య, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, జిల్లా వైస్ ప్రెసిడెంట్ మునీర్,మాదాసి సతీష్,పోట్యాల మొండయ్య, బంగారి రమేష్,గోలి సుధాకర్,కొంతం మధుకర్,రాణవేన క్రాంతి,తాండ్ర సురేష్,గోవర్ధన్,ప్రభాకర్,కాసర్ల మల్లన్న,ఎనగంటి నవీన్,జై రవితేద,రామచంద్రం,తదితరులు పాల్గొన్నారు.



# వికసిత్ భారత్ కాదు నిరాశ భారత్

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 29 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వికసిత్ భారత్ కాదని .. నిరాశ్ భారత్ అని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం భారత కమ్యూనిస్ట్ పార్టీ హుజూర్‌నగర్ మండల విస్తృత కౌన్సిల్ సమావేశం స్థానిక అనుమాల లింగయ్య భవన్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వరు పాల్గొని మాట్లాడుతూ నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో కార్మికులకు, నిరుపేదలకు ఎలాంటి ఉపయోగం లేదని ఆ బడ్జెట్ కేవలం కార్పోరేట్ శక్తులకే ఉపయోగపడుతుందన్నారు. బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా దేశానికి వెన్నెముక రైతన్న అని చెప్పుకుంటూ వచ్చిందని, కానీ బడ్జెట్‌లో వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వలేదని విమర్శించారు. అనేక సంవత్సరాలుగా పోరాడి తెచ్చుకున్న వ్యవసాయ కార్మిక చట్టాన్ని ఉపాధిహామీ పథకానికి కనీసం బడ్జెట్ కేటాయించలేదన్నారు. అదేవిధంగా అనేక గ్రామాల్లో విష జ్వరాలు ప్రబలుతున్నాయని జిల్లావ్యాప్తంగా ఉన్న గ్రామాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయడంతోపాటు మెడికల్ ఎమర్జన్సీని ప్రకటించాలని అధికారులను కోరారు. ముడెం ధనరాజురెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్రసమితి సభ్యుడు ఎల్లావుల రాములు, సిపిఐ సీనియర్ నాయకులు ఎం.వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా



కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, కౌలు రైతుల కార్యదర్శి కొపో ్వజు సూర ్యనారాయణ, హుజూర్‌నగర్ పట్టణ సిపిఐ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, సిపిఐ మండల కార్యదర్శి కందుల వెంకటేశ్వర్లు, ఎల్లావుల రమేష్, దొంతగాని సత్యనారాయణ, గోపనబోయిన వెంకటేశ్వర్లు, గుండా రమేష్, పట్టణ కార్యవర్గ సభ్యులు సోమగాని కృష్ణ, జక్కుల రమేష్, జడ వెంకన్న, జక్కుల శ్రీను, చింత కాయల కనకయ్య, శ్యామ్‌సన్, శంభిరెడ్డి, కామళ్ల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# వీధి వ్యాపారులపై జులుం చేసిన ఖాకీలపై సిఐ విచారణ

నేరేడుచర్ల జూలై 29 ప్రభాతవార్త



నేరేడుచర్లలో చిరు వ్యాపారులు, వ్యాపారుల నుండి వివిధ రకాలుగా వసూళ్లకు పాల్పడిన హోంగార్డులపై పలు దినపత్రికల్లో వచ్చిన వార్తలకు స్పందించి సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో హుజూర్‌నగర్ సిఐ చరమందరాజు విచారణ జరిపారు. స్థానిక కూరగాయలు, పండ్లు, పాలు, పెరుగు నిత్యావసర వస్తువులను పోలీస్ స్టేషన్‌లో వంటలు వండుతున్నామని ఎస్ఐ పేరు చెప్పి వసూలు చేసిన ముగ్గురు హోంగార్డులపై బాధితులు చిరు, వీధి వ్యాపారులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి విచారణ చేశారు. ఈ సందర్భంగా సిఐ చరమందరాజు మాట్లాడుతూ దినపత్రికల్లో వచ్చిన హోంగార్డుల వసూళ్లపై జిల్లా ఎస్పీ ఆదేశానుసారం విచారణ చేసినట్లు విచారణ నివేదికను ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు ఉన్నతాధికారుల ఆదేశానుసారం హోంగార్డులపై చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు.

# ప్రజల్లో చైతన్యంతో పెరుగుతున్న విక్రయాలు

## కోల్డ్ ఫ్రెష్ ఆయిల్స్‌పై ప్రజల ఆసక్తి

## ప్రజల ఆసక్తితో పెరుగుతున్న విక్రయాలు

చింతపల్లి,29జూలై,ప్రభాతవార్త:

ఆధునిక సమాజంలో ప్రజలు ఉరుకులు పరుగుల జీవితాన్ని సాగిస్తున్నారు.తీరికలేక పనులతో తింటున్న ఆహారంపై శ్రద్ధ లేకుండా పోతుంది.పౌష్టికాహారం,ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ దృష్టిసారిస్తున్నారు. ఏ వంటకం తయారు చేయాలన్నా నూనె తప్పనిసరి.మార్కెట్‌లో లభిస్తున్న రిఫైన్డ్ నూనెలపై రకరకాల వాదనలు వినిపిస్తున్న నేపథ్యంలో ప్రజలు కోల్డ్ ఫ్రెష్ నూనెలవైపు మళ్లుతున్నారు.ఆధునిక జీవనశైలికి పాత పద్ధతులు జోడిస్తున్నారు.పల్లీలు(వేరుశనగ),కొబ్బరి, నువ్వులు,పొద్దుతిరుగుడు,ఆవాలు వంటి నూనెలను మనం బహిరంగ మార్కెట్‌లో కొనుగోలు చేస్తున్నారు.వీటిని గతంలో ప్రధాన గ్రామాలు,పట్టణాల్లో గానుగ ఆడించి విక్రయిం చేవారు.ఆధునిక మిల్లులు బహుళ జాతి సంస్థలు వచ్చిన తరువాత ఎక్కడో ఒకటి అరా మినహా అన్ని కనుమరుగయ్యాయి.నిత్యావసర వస్తువుల్లో రోజురోజుకూ కల్తీ పెరిగి పోతున్నది.ప్రధానంగా వంటనూనెల్లో మరింత ఎక్కువ జరుగుతుంది.అవి వినియోగించిన జనం అనేక రోగాలబారిన పడుతున్న పరిస్థితి.ఈ క్రమంలో ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా చింతపల్లి



మండలం కుర్మేడు ఎక్స్ రోడ్ వద్ద జహంగీర్ కోల్డ్ ఫ్రెష్ ఆయిల్స్ అండ్ నేచురల్ ఫుడ్ ప్రొడక్ట్స్ నూనె మిల్లును సోమవారం ప్రారంభించారు.స్వచ్ఛమైన నూనె తయారుచేసి అందిస్తున్నారు.గానుగతో సహజ సిద్ధమైన నూనె తయారు చేసి అక్కడే అమ్మకాలు చేపడుతున్నారు.ఈ నూనెలపై ప్రజలు ఆసక్తి చూపుతున్నారు.ఈ కార్యక్రమంలో నూనె మిల్లు యజమాని మహ్మద్ గౌస్, వారి కుటుంబ సభ్యులు,వివిద పార్టీల నాయకులు ,గ్రామస్తులు ఆర్‌కె రామకృష్ణ,ఈశ్వరప్ప,సోమప్ప,మునుకుంట్ల వెంకట్‌రెడ్డి,ఈరేటి బ్రహ్మం,గౌస్ బంధువులు జహంగీం ్,మదార్, నిం ్ంజన్,అజీమ్,తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల చర్యలను వ్యతిరేకించడం సరైంది కాదు

మిర్యాలగూడ, జూలై 29 ప్రభాతవార్త



విద్యార్థులు చేస్తున్న తప్పిదాలు సరిచేయాల్సిన తల్లిదండ్రులు పట్టించుకోకపోగా సరిచేసే క్రమంలో ఉపాధ్యాయులు తీసుకుంటున్న చర్యలను వ్యతిరేకించడంసరైంది కాదని ఉద్యోగుల జేఏసి నాయకులు, ఉద్యోగ సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు మారం శ్రీనివాస్, బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్‌మాలోతు దశరథనాయక్‌లు కోరారు. అదివారం స్థానికంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల పట్ల విద్యార్థుల తల్లిదండ్రుల తీరు మారాలని,ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విద్యార్థుల వేషాదారణ, వ్యవహారశైలి ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. ఖమ్మం జిల్లా కల్లూరు మండలంపేరువంచ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాయుల శిరీషను సస్పెండం చేయడం అన్యాయమన్నారు. నెలల నుండి కటింగ్ విషయంలో హెచ్చరిస్తున్నప్పటికీతల్లిదండ్రులు, విద్యార్థులు పెడచెవిన పెట్టారనీ, విద్యార్థులను సంస్కరించే ప్రయత్నం తప్ప మరొకటి కాదన్నారు. విద్యార్థుల తప్పిదాల విషయంలో తల్లిదండ్రులు అలోచించుకోవాలని, ప్రభుత్వం విద్యార్థులు సంస్కరించే విషయంలో ఉపాధ్యాయులకు సూచనలు చేయాలని కోరారు.ఈ సమావేశంలోఎరుకల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు వజ్రగిరి అంజయ్య, సురేందర్‌రెడ్డి, శ్రీధర్, ముత్యాలు, మక్ల, జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ వసతిగృహ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

నార్కట్‌పల్లి, జూలై 29 ప్రభాతవార్త



సాంఘీక సంక్షేమ వసతిగృహ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని వారికి అందించాల్సిన వసతులను వెంటనే అందించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొల్లు రవీందర్, జిల్లా కమిటి సభ్యులు దండు రవి డిమాండ్ చేశారు.నార్కట్‌పల్లి మండలంలోని సంక్షేమ హాస్టల్ అధ్యయన యాత్రలో భాగంగా బ్రాహ్మణ వెల్లెంలలో ఉన్న ఎస్సీ బాలికల హాస్టల్, నార్కట్‌పల్లిలోని బిసి బాలుర హాస్టళ్ళలో సమగ్ర సర్వే నిర్వహించి మాట్లాడారు.విద్యార్థులకు పాఠశాలలు ప్రారంభమయి రెండు నెలలు కావస్తున్నా వారికి పుస్తకాలు, ప్లేట్లు, గ్లాసులు, బెడ్‌షీట్లు, పోట పరీక్షల మెటీరియల్ వంటివి ఇంకాఅందించలేదని అన్నారు.ఉదయం పూట అల్పాహారం ఇడ్లీ, వడ, పూరి వంటివి అందిచకపోగా అన్నం మాత్రమే అందిస్తున్నారని ఆరోపించారు.కరెంటు పోయిన సమయంలో చికట్లో పాములు, పురుగులు వంటివి ఒంటిమీద పారే అవకాశమున్నందున వెంటనే ఇన్వర్టర్‌ను కూడా ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేవారు.పెరిగిన ఖర్చులకు అనుగుణంగా మెస్ చార్జీలను, పాకెట్ మనీని పెంచాలని కోరారు.ఖాళీగా ఉన్న వర్కర్ పోస్టులను భర్తీ చేయాలని , హాస్టళ్ళను అధికారులు సందరి ్శంచి పర్యవేక్షించాలని కోరారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

మఠంపల్లి జూలై 29 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్య లు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్‌ను సన్మానించిన గంధమల్ల కాంగ్రెస్ నాయకులు

తుర్కపల్లి, ప్రభాతవార్త :

తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామపంచాయతీ నుంచి ఇంద్రనగరం గ్రామాన్ని గ్రామపంచాయతీగా సపరేట్ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యను గంధమల్ల కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. ్త రాములు, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, నాయకులు సికోటి కిషన్, సడల కనకయ్య, రాగుల ధనంజయ, వర్షిత్, మోర భిక్షపతి, నరసయ్య, నర్సింలు, భాస్కర్ పాల్గొన్నారు.



# జిల్లాలోని కృష్ణానది పరివాహక ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**-జిల్లా కలెక్టర్ సీ.నారాయణరెడ్డి**

*ప్రభాతవార్త, ప్రతినిధి, నల్గొండ జూలై 29 :*

శ్రీశైలం ప్రాజెక్టుకు పై నుంచి వరద ఉధృతి కొనసాగుతుండడం, రిజర్వాయర్ పూర్తి సామర్థ్యానికి చేరువలో ఉన్న దృష్ట్యా శ్రీశైలం ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు రేడియల్ క్రస్ట్ గేట్లను తెరిచి నీటిని దిగువకు వదులుతున్నందున జిల్లాలోని కృష్ణానది పరివాహక ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సీ.నారాయణరెడ్డి ఒక ప్రకటనలో కోరారు. శ్రీశైలం ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారుల సమాచారం మేరకు శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి రిజర్వాయర్ నీటి సామర్థ్యం 215.8070 టీఎంసీలకు గాను, సోమవారం ఉదయం 10 గంటలకు 177.1490 టీఎంసీలకు చేరుకుందని, ఇదే సమయానికి పై నుంచి ప్రాజెక్టుకు 4,37,680 క్యూసెక్కుల నీరు వస్తుందని, రిజర్వాయర్ 30వ తేదీ ఎప్పుడైనా పూర్తిస్థాయికి చేరుకుంటుందని దీనిని దృష్టిలో ఉంచుకుని



సోమవారమే శ్రీశైలం ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు శ్రీశైలం ప్రాజెక్టు రేడియేటె క్రస్ట్ గేట్లు ఎత్తి నీటిని కిందకు వదులుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మత్స్య కారులు చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. అధికారులు నదివరి వాహక ప్రాంత మండలాల, గ్రామాల అధికారులందరూ ముందు జాగ్రత్త చర్యగా ప్రజలను అప్రమత్తం చేయాలని, ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని, ఈ విషయమై సంబంధిత గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.

# ఎమ్మెల్యే ఆర్థికసాయం

*నాగారం 29 ప్రభాతవార్త*



నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామానికి చెందిన రాపోలు లాలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం దశదినకర్మ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు మందుల సామేల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు ద్వారా మృతుని కుటుంబానికి రూ.5000 ఆర్థికసాయం అందజేశారు. మృతుని కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడోజు ఆంజనేయులు, ఆకుల సాయిలు, గంట మహంకాళి, పోతులూరి చారి తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్-2ను రద్దు చేయాలి

*నాగారం 29 ప్రభాతవార్త*

జీవో నెంబర్-2ను రద్దు చేయాలని ధర్మ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పాక లింగమల్లు యాదవ్ అన్నారు. సోమవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 317 జోవోపై వేసిన క్యాబినెట్ కమిటీ నిర్ణయాలను అనుసరిస్తూ టీచర్స్ ద్వారా స్వీకరించిన ప్రతి అప్పీల్‌ను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలని కోరారు. అన్ని పాఠశాలల్లో స్కావెంజర్స్‌ను నియమించి సమస్యలను పరిష్కరించాలని అన్నారు. విద్యారంగానికి బడ్జెట్‌లో 7 శాతం కేటాయించాలని వాటిని సవరిస్తూ 20 నుంచి 25 శాతం బడ్జెట్‌ను కేటాయించాలని అన్నారు. సుదీర్ఘకాలంగా పరిష్కారం కాకుండా ఉన్న కామన్ సర్వీస్ రూల్స్‌ను పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని



అన్నారు. ఈ కార్యక్రమంలో డిటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఉపేందర్, రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్, కోశాధికారి జనార్ధన్, కార్యదర్శి సాంబయ్య, శంకర్, కార్యవర్గ సభ్యులు బాబు, సుధాకర్, నాగయ్య, శ్రీనివాసులు, సురేష్, సాయినాథ్, సైదులు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సారెస్పీ నీటిని విడుదల చేయాలి

*నాగారం 29 ప్రభాతవార్త*




రాష్ట్ర ప్రభుత్వం ఎస్సారెస్పీ కాలువకు నీటిని విడుదల చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కడియం కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు నార్లు పోసుకొని నెల రోజులు దాటిన సకాలంలో వర్షాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎస్సారెస్పీ కాలువ ద్వారా సాగు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కండె భిక్షం, గుడాపూరి వెంకటేశ్వర్లు, అంజయ్య, రాములు, ఎల్లయ్య, మారయ్య, స్వరూప, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**...బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రెడ్ల శ్రీనివాస్‌రెడ్డి**

*మర్రిగూడ,29జూలై,(ప్రభాతవార్త):*



ఎన్నికల్లో ఇచ్చిన ఆరు హామీలను అమలు చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రెడ్ల శ్రీనివాస్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం మర్రిగూడ మండల కేంద్రంలో నిర్వహించిన భారతీయ జనతాపార్టీ మండల కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అనంతరం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు ఎప్పుడు జరిగినా భారతీయ జనతాపార్టీ సిద్ధంగా ఉందన్నారు.వెంటనే డిండి ఎత్తిపోతల ప్రాజెక్టు కిష్టరాంపల్లి,శివన్నగూడెం రిజర్వాయర్ పూర్తి చేయాలని బిజెపి మండల శాఖ డిమాండ్ చేసింది.మర్రిగూడ మండల కేంద్రంలో ప్రతి గ్రామ పంచాయతీకి రోడ్డు లేని గ్రామాలకు వెంటనే బిటి రోడ్లు వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పి.రాజేంద్ర నాయక్,రాష్ట్ర కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి యాస అమరేందర్‌రెడ్డి బోయపల్లి రాజుగౌడ్,ప్రధాన కార్యదర్శి ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు లింగస్వామి,గిరిజన మోర్చా అధ్యక్షులు బాస్కర్‌నాయక్, వేనేపల్లి శ్రీనివాసరావు,వెంకటంపేట శేఖర్,దేవేందర్, అంబాల రమేష్,యాదయ్య, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం

**...ఏజిఎం కరుణాకర్‌రెడ్డి**

*మర్రిగూడ,29జూలై,(ప్రభాతవార్త):*

రాష్ట్ర ప్రభుత్వం రైతులకోసం జారీ చేసిన 2 లక్షల రూపాయల రుణమాఫీలో భాగంగా మర్రిగూడ పిఏసిఎస్ రైతుసంఘం బ్యాంకులో అవకతవకలు జరిగాయని,సంబంధిత స్థానిక అధికారులపై చర్యలు తీసుకోవాలని రైతులు సోమవారం ఆంధోళన చేపట్టారు.వెంటనే స్పందించిన జిల్లా అధికారి ఏజిఎం కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ సంబంధిత విధి నిర్వహణలో నిర్లక్ష్యం కారణంగా అవకతవకలు జరిగినందున ప్రభుత్వానికి తక్షణం బ్యాంకునుండి రెండవ లేఖను పంపించి రైతులకు న్యాయం చేకూరుస్తామని హామీ ఇచ్చారు.అంతేకాకుండా ప్రభుత్వం జారీ చేసిన తేదీల ప్రకారంగా రుణ విముక్తి కలిగించేందుకు ఎలాంటి ఇబ్బందులనైనా సరి చేసేందుకు కృషి చేస్తామనిఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట మేనేజర్ భరత్ కుమార్, మర్రిగూడ పిఏసిఎస్ కార్యదర్శి శ్రీనివాస్, అసిస్టెంట్ శివసాయి, రుణవిముక్తి రైతులు,తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు,మాజి సర్పంచ్ మాస నీలిమ శేఖర్ మాట్లాడుతూ రైతులకు నిరభ్యంతరకమైన రుణమాఫీ ధ్రువపత్రాలను జారీ చేయాల్సిందిగా కోరారు.



# విధినిర్వహణలో అందరికీ ఆదర్శవంతులు ప్రదీప్

*నార్కట్‌పల్లి, జులై 29 ప్రభాతవార్త*

తమ విధి నిర్వహణలో ఎంతో ఓర్పు సహనంతో నిబద్ధతతో బాధ్యతలు నిర్వహించిన నార్కట్‌పల్లి సూపరింటెండెంట్ కోమటి ప్రదీప్ కుమార్ అందరికీ ఆదర్శ వంతులు అని మాజీ ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.ఇటీవలి ప్రదీప్ కుమార్ గుండెపోటుతో అకాల మరణం చెందారు.సోమవారం హైద్రాబాదు ఎల్‌బినగర్‌లోని భాగ్యనగర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ప్రదీప్ దశదిన కర్మ సందర్భంగా మాజీ ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి ఆయన చిత్రానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో పిఆర్ఏఈ మోహన్ , తిరుగుడు నగేష్ , సల్ల సతీష్, గౌతం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

*నల్లగొండ అర్బన్, జులై 29, (ప్రభాతవార్త) :*



వివిధ అనారోగ్య సమస్యలతో పలు ప్రైవేట్ హాస్పిటల్స్‌లో చికిత్స పొందిన 112 మంది నిరుపేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సియం.ఆర్.యఫ్) పథకం ద్వారా మంజూరు అయిన రూ. 36,26,500/-లు విలువగల చెక్‌లను సోమవారం నల్గొండ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి (సియంఆర్‌యఫ్) పథకం నిరుపేదలకు వరం లాంటిది అన్నారు. ఈ పథకం ద్వారా లక్షలాది మంది పేదలకు సహాయం అందుతుందని చెప్పారు. నిరుపేద ప్రజలకు సహాయాన్ని అందించడం సంతోషంగా ఉందన్నారు.

# అర్హులైన రైతులందరూ రైతు భీమాకు దరఖాస్తు చేసుకోవాలి

## -మిర్యాలగూడ ఎఇఓ అజ్మీరా సైదులునాయక్

మిర్యాలగూడ, జూలై 29 ప్రభాతవార్త

మిర్యాలగూడ వ్యవసాయ క్లస్టర్ పరిధిలోని రెవిన్యూ గ్రామాలలో అర్హులైన రైతులు అగస్టు 5లోగా రైతు భీమాకు దరఖాస్తు చేసుకోవాలని క్లస్టర్ వ్యవసాయ విస్తరణాధికారి అజ్మీరా సైదులునాయక్ తెలిపారు. సోమవారం స్థానికంగా అయన మాట్లాడుతూ క్లస్టర్ పరిధిలోని గోగువారిగూడెం, ఐలాపురం,నందిపాడ్, మిర్యాలగూడ, యాద్గార్‌పల్లి రెవిన్యూ గ్రామాల రైతులు జూన్ 28లోగా నూతనంగా పట్టాదారుపాస్‌పుస్తకం పొందిన 158మంది, గతంలోనే పట్టాదార్ పాస్ పుస్తకాలు పొంది ఇప్పటి వరకు రైతు భీమాకు దరఖాస్తులు చేసుకొని 424 మంది ధృవదృవపత్రాలను జత చేసి స్వయంగా దరఖాస్తులను అందజేయాలన్నారు.అదే విధంగా రైతులు నామిని మార్పు, లేదా



అధార్‌కార్డులో మార్పులు చేపులు చేసిన రైతులు ఈనెల 30లోగా తమను సంప్రదించాలన్నారు. ఏడాదికి ఒకసారి అవకాశం ఉన్న ఈ రైతు భీమా పథకాన్ని అర్హులైన రైతులందరూ సద్వినియోగంచేసుకోవాలన్నారు.

# అద్వితి ఫౌండేషన్ అధ్వర్యంలో పేదలకు చేయూత

మిర్యాలగూడ, జూలై 29 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతమైన పౌరులుగా సమాజంలో మెలగాలంటే మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో ముందుకు సాగాలని అద్వితి ఫౌండేషన్ చైర్మన్ మేరావత్ శివనాయక్ అన్నారు. సోమవారం పట్టణ సమీపంలోని రైల్వేస్టేషన్ వద్ద వృద్దులకు పండ్లు, పులిహోర, దుప్పట్లను అందజేసినట్లు తెలిపారు.అనంతరం విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, వికలాంగులకు, అసుపత్రిలో రోగులకు పండ్లు అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూపేద విద్యార్థుల సంక్షేమం కోసం అద్వితి ఫౌండేషన్ అధ్వర్యంలో విస్తృత సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు



తెలిపారు.నిరుపేదలకు తనవంతు సహాయం చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు పర్శనబోయిన సతీష్, ప్రధానకార్యదర్శి పాతులోతు సురేష్‌నాయక్, దిలాప్, లింగపల్లి జగదీష్, మీరావత్ బీకోజి, కుమార్,నాగరాజు, బంటు యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరాజు కుటుంబాన్ని పరామర్శించిన ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ సిద్ధార్థ

మిర్యాలగూడ, జూలై 29 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణంలోని 11వ వార్డుకు చెందిన అంగరాజు అంజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం మిర్యాల గూడనియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు, ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ వారి కుటుంబ సభ్యులను పరామ ర్శించిఓదార్చారు. పార్టీ మీ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటుందని మనో ధైర్యం కల్పించారు. అనంతరం అంజయ్యభార్యకు రూ.10వేల అర్థిక సహాయాన్ని సిద్ధార్థ అందజేశారు. అయన వెంట ఎఎంసి మాజీ వైస్‌చైర్మన్ యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు సత్యనారాయణ, కోటేశ్వర్‌రావు, బంటు నాగయ్య, రవి, రవీందర్, అశాలు, లచ్చయ్య,పుల్లయ్య, రాంబాబు,బిఆర్ఎస్‌వి రాష్ట్ర కార్యదర్శి ఎండి షోయబ్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ కళాకారులకు ఘన సన్మానం

మిర్యాలగూడ, జూలై 29 ప్రభాతవార్త



రంగస్థల నాటికలను ప్రదర్శించి తెలంగాణ రాష్ట్రానికే గుర్తింపు తెచ్చిన మిర్యాలగూడ కళాకారులు పులి కృష్ణమూర్తిశర్మ, పుల్లాభట్ల లక్ష్మీనారాయణశర్మలనుసోమవారం హైద్రాబాద్‌కు చెందిన శివాని అర్ట్ సంస్థ అధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంగ స్థల నటులకు ప్రేక్షకులచప్పట్లే వెలకట్టలేని అవార్డులతో సమానం అన్నారు. ప్రముఖ సంఖ్యాశాస్త్రవేత్త దైవజ్ఞశర్మ చేతులమీదుగా చేపట్టిన సన్మాన కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులుపరమేష్, రామచంద్రరావు, లీలావతి, శివాని తదతరులు పాల్గొన్నారు.

# ప్రజా, రైతు, మహిళా సమస్యల పరిష్కారం కోసం కార్యకర్తలు కృషి చేయాలి

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ నిర్మాణ మహాసభ సోమవారం జరిగింది. ఈ మహాసభకు యాదాద్రి జిల్లా కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు హాజరై గ్రామాలలో ప్రజా సమస్యలను పరిష్కారం కావాలని, రైతులకు రుణమాఫీ చేయాలని, యాదాద్రి జిల్లాకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమైన మంజూరు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కొల్లూరి రాజయ్య, మూల పోచయ్య, రచ్చ నర్సింహులు, ఆకుల బాలనర్సయ్య, గొల్లూరి రాములు, ఉప్పల్ రెడ్డి, నంద బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ఇన్నోవేటర్‌కు దరఖాస్తులు చేసుకోవాలి

భువనగిరి ప్రభాతవార్త:

ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమానికి ఆవిష్కర్తలు ఆగస్టు 3వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఇన్నోవేషన్ కోఆర్డినేటర్ వడ్డేపల్లి సుధీర్ కోరారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఆవిష్కర్తలకు సాధికారత కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించబడుతున్నటులన తెలిపారు. ఇంటింటా ఇన్నోవేటర్ 2024 కార్యక్రమం దరఖాస్తు ప్రక్రియ సులువుగా, అనుకూలంగా ఉండేలా రూపొందించబడిందని అన్నారు.



# బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే చర్యలు తప్పవు

త్రిపురారం,29జూలై,ప్రభాతవార్త:



బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ కైగూరి వీర శేఖర్ అన్నారు.జిల్లా పోలీస్ అధికారి ఆదేశాల మేరకు సోమవారం మం డలంలోని పలు ప్రాంతాల్లో బహి రంగంగా మద్యం సేవిస్తున్న వారిని పట్టుకొని కౌన్సిలింగ్ నిర్వహించి కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపరాదని,నెంబర్ ప్లేట లేని వాహనాల పట్ల కఠినంగా వ్యవహరిసూనత మైనర్లకు వాహనాలు ఇసేనత యజమానులే బాధ్యత వహించాలన్నారు రవాణా శాఖ ప్రతిపాదించిన వాహనానికి సంబంధించిన ధృవపత్రాలు వాహనం వెంట కలిగి ఉండాలని,ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని,చట్టవ్యతిరేక,అసాంఘిక కార్యక్రమాలపై పోలీస్ శాఖ గట్టి నిఘా ఏర్పాటు చేసిందని,మాదక ద్రవ్యాల,నిషేధిత పొగాకు ఉత్పత్తుల విక్రయం,వినియోగం,రవాణాకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు.వాటి నియంత్రణకు పోలీసులకు ప్రజలు సహకరించాలన్నారు.

# పంటల మార్పిడితో అధిక ఫలసహాయం

త్రిపురారం,29జూలై,ప్రభాతవార్త:



రైతులు అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతికతను వినియోగింయుకొని భూసారాన్ని సంరక్షించుకుని , తెగుళ్ల బారిన పడకుండా పంటల మార్పిడితో ఆధిక ఫలసాయాన్ని పొందవచ్చని బెంగుళూరు శాస్త్రవేత్తలు డాక్టర్ రామ్మూర్తి అన్నారు. సోమవారం స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో వివిద మండలాల రైతులతో పంటల సాగు,పంట మార్పిడిపై అవగాహన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రైతులకు కూరగాయల నారును పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కెవికె కార్యక్రమాల సమన్వయకర్త డాక్టర్ శ్రీనివాసరావు,బెంగుళూరు శాస్త్రవేత్తలు డాక్టర్ రమేష్,చరణ్ కేవికె శాస్త్రవేత్తలు,తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో బాబా మృతి

## -నేడు రఘునాధపురంలో అంత్యక్రియలు

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం రఘునాధపురం గ్రామ రెవెన్యూ పరిధిలో కొలువుదీరిన లాల్ షా బాజ్ కలందర్(ఖాన్ షా) మౌలా అలీ ముష్కిల్ ఖుషా పంజతనే పాంచ్ పీర్ దర్గా బాబా ఆయన సయ్యద్ అలీష అబ్దుల్ ఖుద్దోస్ చిస్తే ఉల్ ఖాదరీ ఖాదరి మహమ్మద్ల్ మహమ్మద్ సాహెబ్ పీర్ హుస్సేన్ ఖాదర్ లింగ్ బంద్ జగద్గురు సోమవారం గెండెపోటుతో మృతి చెందారు. మతాలకతీతంగా ఆయన సేవలను వేలాదిమంది ప్రజలు అందుకున్నారు. ఆయన మృతి పట్ల పలువురు బాధను వ్యక్తం చేసారు. సంతాపం తెలిపారు. మంగళవారం రఘునాధపురం గ్రామంలో అంత్యక్రియలు జరుగుతాయని చెప్పారు.

# జీవో నెంబర్ 60 ప్రకారం చెల్లించాలని నిరవధిక సమ్మె

### -జిల్లా హస్పిటల్‌లో నిలిచిపోయిన పారిశుద్ధ్య పనులు




*భువనగిరి రూరల్, ప్రభాతవార్త :*

భువనగిరి జిల్లా ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ గార్డ్స్, పేషెంట్‌కేర్ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న 3 నెలల జీతం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికులు తమ విధులను బహిష్కరించి నిరవధిక సమ్మె చేపట్టారు. సమ్మెకు జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు మద్దతు తెలిపి మాట్లాడుతూ .. రాష్ట్ర వ్యాప్తంగా 2022 జూన్ నెల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా విడుదల చేసిన జీవో నెంబర్ 60 ప్రకారం పెంచిన కొత్త వేతనాలను ఆసుపత్రి కార్మికులు అందుకుంటున్నారని, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్‌లు దృష్టికి పలుమార్లు తీసుకెళ్ళినప్పటికి ఎలాంటి ప్రయోజనం లేకపోవడంతో కార్మికులు నిరవధిక సమ్మె చేస్తున్నారని, హస్పిటల్ కార్మికుల సమస్య పరిష్కారం అయ్యేంతవరకు వారికి అండగా ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఆసుపత్రి ఏవో మసూద్, టీవీటీ ఏజెన్సీ కాంట్రాక్టర్ ప్రతినిధి శ్రీనివాస్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డీ.ఇమ్రాన్ కార్మికులతో కలిసి చర్చలు జరిపారు. ఈ చర్చల్లో కార్మికుల వేతనాలు రూ.10,500కు పెంచుతామని, 3 నెలల పెండింగ్ జీతాలు వెంటనే ఇస్తామని, అందరికి ఈఎస్ఐ పీఎఫ్ సక్రమంగా చెల్లిస్తామని, 3 షిఫ్టల విధానాలు అమలు చేస్తామని, వేతనాలు ప్రతి నెల 5వ తేదీన చెల్లించుకుంటకు ఒప్పందం కుదిరిందని ఆయన తెలిపారు. ఏఐటీయూసీ ఎల్లప్పుడు కార్మికులకు అండగా ఉండి పోరాడుతుందని, కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దు చేసి కార్మికులందరికి రెగ్యులర్ చేసే వరకు భవిష్యత్తులో ఉద్యమాలు నిర్వహిస్తామని ఇమ్రాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్‌బాబు, జిల్లా కమిటీ సభ్యులు సామల భాస్కర్, శానిటేషన్ కార్మికులు మేడబోయిన లక్ష్మీ, గుండు వాణి, జేరిపోతుల కమలమ్మ, ఇస్తారమ్మ, సులోచన, నరసింమా, సోమ నరసయయ, కృష్ణ, సుగుణ, కృష్ణవేని, లావన్య, లలిత, భారతమ్మ, హేమలత, మహేందర్, స్వప్న, బాలరాజ్, నాగరాణి, లలిత, కిరణ్, విజయలక్ష్మి, రేణుక, శేఖర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

*కోదాడ, ప్రభాతవార్త :*



ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాలల్లోనే కేంద్రం ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్దత కల్పించాలని తెలంగాణ ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బచ్చలకురి నాగరాజు అన్నారు. సోమవారం పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్డులో గల అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఆగష్టు 6న జరిగే దీక్షకు సంబందించిన కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం అదికారంలోకి వచ్చిన 100 రోజుల్లో వర్గీకరణ చేపడతామని చెప్పి నేటికి పది సంవత్సరాలు గడుస్తున్నా చేయకుండా మాదిగలను మోసం చేసిందన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు వరంగల్ సభలో వర్గీకరణకు అనుకూలంగా మద్దతు తెలిపినందున కాంగ్రెస్ పార్టీ ఎంపీలు పార్లమెంట్‌లో పోరాటం చేయాలన్నారు. రెండు జాతీయ పార్టీలు మాదిగలకు చేస్తున్న అన్యాయాన్ని మాదిగ, మాదిగ ఉపకులాల గమనిస్తున్నారని, వర్గీకరణ పట్ల తమ చిత్తశుద్ధిని నిరూపించుకోకపోతే మాదిగల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఢిల్లీలో జరిగే దీక్షకు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలంపల్లి శ్రీను, గంధం రంగయ్య, కంపాటి శ్రీను, చీమ శ్రీను, సిద్దెల రాంబాబు, పోలంపల్లి రామారావు, లాజర్, మంద రాజు, మాతంగి నరేష్, కర్ల శాంతయ్య, కందుల రఘు, పగిడిమర్రి గోపి, బచ్చలకూరి రవి, షంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# రమావత్ సేవా నాయక్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దూదిపాల రేఖశ్రీధర్ రెడ్డి

*కొండమల్లేపల్లి, జూలై 29 ప్రభాతవార్త:*

కొండమల్లేపల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి ఆధ్వర్యంలో మన కార్యాలయం - మనందరి కార్యాలయంలో యువజన కా ంగ్రెస్ పార్టీ నాయకులు రమావత్ సేవా నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉన్నదని, వారు రాజకీయాల్లో రాణిస్తూ అందరికి ఆదర్శంగా నిలిచే విధంగా తమ ఆలోచనలు కలిగి ఉండాలని కోరారు. అదేవిధంగా స్వార్థంతో కూడిన రాజకీయ వ్యవస్థను, సమాజాన్ని భ్రష్టు పట్టి పీడిస్తున్న ఆహాంకార రాజకీయాలను పారద్రోలాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, జడ్పీటీసీ సలహాదారులు పసునూరి యుగంధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ జగన్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దిశెట్టి సుధాకర్, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, వరికుప్పల శ్రీనివాస్, కందుల వెంకట రెడ్డి, మాజీ యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు ముడావత్ మంగ్యానాయక్, జాగటి భాస్కర్, జితేందర్ యాదవ్, రమావత్ రమేష్ బాబు, జితేందర్ యాదవ్, తుకారాం నాయక్, పిల్లి కృష్ణయాదవ్, నగేష్, అఖిల్, పంగ శివ, ఎండి ఖదీర్, నాగేంద్ర నాయక్, సందీప్, గురు తదితరులు పాల్గొన్నారు.



## సూర్యాపేట వార్త

# వానాకాలం వ్యవసాయ పనులు ప్రారంభం

*నడిగూడెం,జూలై29,ప్రభాతవార్త :*

మండలంలో వానాకాలం వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు వాతావరణం చల్లబడి భూగర్భ నీటిమట్టం పెరగడంతో చెరువులు, భావుల్లో నీటిమట్టం పెరిగింది. దీంతో రైతులు వరినాట్లు వేసే కార్యక్రమంలో నిమగ్నమయ్యారు. గత 4 రోజులుగా మండలంలో వ్యవసాయ పనులు ముమ్మరం అయ్యాయి. నెల రోజుల క్రితం నారుమళ్లు పోసిన రైతులు నాట్లు వేస్తున్నారు. రానున్న వారం పది రోజుల్లో నాట్లువేసే కార్యక్రమాన్ని పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. నడిగూడెం, రామాపురం, తెల్లబెల్లి, శ్రీరంగాపురం, సిరిపురం, వల్లాపురం, తదితర గ్రామాలలో రైతులంతా వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. సాగర్ ఎడమ కాలువ నీరు కూడా వారం, పది రోజుల్లో విడుదల చేసే అవకాశం కనిపిస్తున్నాయి. శ్రీశైలం ప్రాజెక్టు నుంచి వరద ఉధృతి పెరగడంతో సాగర్ ఎడమ కాలువకు నీటిని మళ్ళిస్తున్నారు. ఇప్పటికి సాగర్ ప్రాజెక్టు 511 అడుగుల నీటి సామర్థ్యానికి చేరింది. శ్రీశైలం ప్రాజెక్టు నుంచి వరద వస్తుండడంతో సాగర్ ప్రాజెక్టులో మరింత నీటిమట్టం పెరగనుంది. దీంతో వారం, పది రోజుల్లో ఎడమ కాలువకు నీరు విడుదల చేసే అవకాశం ఉండడంతో రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే వ్యవసాయ బోర్లు, బావులు, చెరువుల కింద నాట్లు ముమ్మరంగా వేస్తున్నారు. కూలీలు దొరకకపోవడంతో యంత్రాలను వినియోగించి వ్యవసాయపనులను చేపట్టారు. శ్రీవరి సాగు పద్ధతిలో వ్యవసాయాన్ని చేపట్టారు. అదిక దిగుబడి సాగించేందుకు రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించి శ్రీవరి సాగు పద్దతిని అమలు చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికి వారం, పది రోజుల్లో వానాకాలం వరినాట్లు పూర్తిగావించేందుకు రైతులు చర్యలు తీసుకుంటున్నారు.

# త్రాగుసాగునీటి కోసం ముందుకొచ్చిన గ్రామస్థులు



*నార్కట్‌పల్లి, జులై 29 ప్రభాతవార్త*

తమ గ్రామంలో ప్రజలకు కనీస నీటి అవసరాలైన త్రాగు , సాగు నీటి సదుపాయాలు కలగాలని అందుకు అవసరమైన చర్యలను తామే స్వయంగా చేపట్టారు గ్రామానికి చెందిన కొందరు నాయకులు, యువకులు. మండలంలోని నక్కలపల్లి గ్రామానికి నీటి అవసరాలకు ఉపయోగపడేటువంటి అక్కెనపల్లి చెరువు నీటిని గ్రామంలోని నక్కలపల్లి చెరువులోకి కాలువ ద్వారా పారించడానికి అడ్డుగా ఉన్న చెట్లను స్వయంగా తొలగించారు గ్రామానికి చెందిన భాషపాక రవి కుమార్, బోయిన రవి, తరినే వెంకటాచారి, జిల్లా వీరస్వామి, గండికోట నాగయ్య, గండికోట వినోద్, విష్ణుమూర్తి, తరిన్ సూరారం, సైదులు కంచర్ల విజయ్ రెడ్డి తదితరులు. వారి ప్రయత్నాలను గ్రామస్థులు ఎంతగానో కొనియాడి అభినందించారు.

# నేషనల్ కన్స్యూమర్‌రైట్స్ కమిషన్ జిల్లా చైర్మన్‌గా సుదగాని ఉదయ్‌కిరణ్

మోటకొండూర్, (ప్రభాతవార్త) :

హైదరాబాద్‌లోని తెలంగాణ సరస్వత పరిషత్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో ఎన్సీఆర్సీ జాతీయ చైర్మన్ డా.ఎం.వీ.ఎల్.నాగేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డా.నలమాస శ్రీకాంత్‌గౌడ్‌లు జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్‌గా మండల పరిధిలోని మాటూరు గ్రామానికి చెందిన సుదగాని ఉదయ్‌కిరణ్‌ను నియమిస్తూ నియమకపు ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా ఉదయ్‌కిరణ్ మాట్లాడుతూ .. కొంత మంది స్వార్థపరులు సొంత లాభం కోసం చిన్నపిల్లలు తాగే పాల దగ్గర నుంచి ప్రాణాపాయ పరిస్థితులలో అందించే ఔషధాల వరకు అన్నిటిని కల్తీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరో వైపు కార్పొరేట్ కంపెనీలు, బడా వ్యాపార సంస్థలు, హోటళ్ళు, రెస్టారెంట్‌లు నిర్లక్ష్యంతో కాలం చెల్లిన నాణ్యత లేని వస్తువులను విక్రయిస్తున్నారని ప్రతి రోజు పత్రికల్లో చూస్తూనే ఉన్నామని, ఇలాంటి పరిస్థితులను అడ్డుకునేందుకు నేషనల్ కన్స్యూమర్ రైట్ కమీషన్ వినియోగదారులకు అండగా ఉంటుందని ఉదయ్‌కిరణ్ తెలిపారు. చట్టపరంగా తమ హక్కులను కాపాడుకునేందుకు అందరం కలిసికట్టుగా



పోరాడి కల్తీభూతాన్ని తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. తనకు ఈ బాధ్యతలను ఇచ్చిన ఎన్‌సీఆర్‌సీ ఫౌండర్, జాతీయ చైర్మన్ డా.ఎం.వీ.ఆర్.నాగేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డా.నలమాస శ్రీకాంత్‌గౌడ్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# తిరుమలగిరి సబ్‌పోస్టర్‌కు అవార్డు

తిరుమలగిరి, (ప్రభాతవార్త) :

తెలంగాణ పోస్టల్ సర్కిల్ 2023 -2024 సంవత్సరానికి గాను ప్రకటించిన డిపార్టుమెంట్ ఆఫ్ ఎక్సలెన్సీ అవార్డుల్లో తిరుమలగిరి సబ్ పోస్ట్ మాస్టర్ మొగుళ్ళ ఉప్పలయ్యకు రాష్ట్రస్థాయిలో తృతీయ బహుమతి లభించింది. పోస్టల్ డిపార్టుమెంట్‌లో అత్యుత్తమ అవార్డులైన ఎక్సలెన్సీ అవార్డులను ప్రతి సంవత్సరం పంపిణీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా ఉత్తమ పార్సల్ డెలివరీ విభాగంలో తిరుమలగిరి సబ్‌పోస్టు ఆఫీసు పరిధిలోని వివిధ బ్రాంచ్ పోస్టు ఆఫీసులో రిజిష్టర్, డెలివరీ విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచినందుకు ఈ అవార్డును తెలంగాణ చీఫ్ పోస్టుమాస్టర్ జనరల్ పి.విద్యాసాగర్‌రెడ్డి చేతులమీదుగా అందుకున్నట్లు సబ్‌పోస్టు మాస్టర్ ఉప్పలయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. సూర్యాపేట పోస్టల్ సూపరింటెండెంట్ ప్రోత్సాహంతో తమ బ్రాంచ్ పోస్టు ఆఫీసులతో సబ్ పోస్టు ఆఫీసులో మెరుగ్గా పనిచేశామని తెలిపారు. ఈ సందర్భంగా మమ్మల్ని ప్రోత్సహించిన పోస్టల్ సూపరింటెండ్ వడ్లమూడి వెంకటేశ్వర్లుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# ఘనంగా సినారె జయంతి

మోత్కూరు, (ప్రభాతవార్త) :



జ్ఞానపీఠ అవార్డు గ్రహీత తెలంగాణ సాహిత్యాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లిన జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డా.సి.నారాయణరెడ్డికే దక్కుతుందని ప్రజా భారతి సాహితి సంస్థ అధ్యక్షుడు దేవినేని అరవిందరాయుడు అన్నారు. సోమవారం డా.సినారె జయంతి సందర్భంగా స్థానిక శాఖ గ్రంధాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి గుమిడెల్లి వెంకన్న, కోశాధికారి గాదె వెంకటేశ్వర్లు, ప్రతినిధులు మర్రి జయశ్రీ, రాంప్రసాద్, ఉప్పలయ్య, బోళ్ళ హనుమంతు, గ్రందాలయ మాజీ చైర్మన్ కోమటి మచ్చగిరి, బయ్యని రాజు, కూరెళ్ల యాకస్వామి, మజ్జిగ రాజేశ్వరి, బాబుచారి, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

మోత్కూరు, (ప్రభాతవార్త) :

మోత్కూరు మున్సిపాలిటీ పోతాయగడ్డ వార్డులో దేశపాక బాలమ్మ అకాల మరణం చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి దహన సంస్కారాల నిమిత్తం రూ.5వేల ఆర్థిక సహాయాన్ని బీజేపీ కార్యవర్గ సభ్యుడు, తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ కడియం రామచంద్రయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డు సభ్యులు కొనతం నాగార్జునరెడ్డి, మోత్కూరు బీజేపీ ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, మరాఠి అంజయ్య, యువ మోర్చా అధ్యక్షుడు ఎడ్ల రాము, జిల్లా కోశాధికారి సోమ నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.



# రెడ్‌క్రాస్ సంస్థకు కేటాయించిన స్థలాన్ని స్వాధీన పరచాలి

## -ప్రభుత్వ విప్‌ను కలిసిన రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు



భువనగిరి రూరల్, (ప్రభాతవార్త) :

పట్టణ పరిధిలోని కలెక్టర్ కార్యాలయం సమీపంలో గతంలో రెడ్‌క్రాస్‌కు కేటాయించిన స్థలాన్ని త్వరగా స్వాధీన పరచాలని, అక్కడ నిర్మించబోయే బ్లడ్ బ్యాంకు భవన నిర్మాణానికి సహకరించాలని కోరుతూ సోమవారం ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యుడు బీర్ల అయిలయ్యను అసెంబ్లీలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ చైర్మన్ జీ.లక్ష్మీనరసింహారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్.మహేందర్‌రెడ్డి, డివిజన్ కమిటీ చైర్మన్ సద్ది వెంకటరెడ్డి, జిల్లా కమిటీ కోశాధికారి డీ.అంజయ్య, జిల్లా కమిటీ డైరెక్టర్‌లు షేక్ హమీద్‌పాషా, ఎస్.ఎన్.చారి, ప్రభాకర్‌రెడ్డి, ఖలీల్, శ్రీనివాస్‌రెడ్డి, మచ్చేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పాత ప్రతిపాదిక ప్రకారమే సీతారామ ఎత్తిపోతల పథకం అమలుచేయాలి

బయ్యారం,జూలై29,ప్రభాతవార్త

పాత ప్రతిపాదన ప్రకారమే సీతారామ ఎత్తిపోతల పథకం అమలు చేయాలని సిపియం కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య అన్నారు. సోమవారం గునిగంటి రాజన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ గోదావరి నదిపై నిర్మించ తలపెట్టిన సీతారామ ప్రాజెక్టు పాత నమూనా ప్రకారం ఇల్లందు నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరు అందించే విధంగా టేకుల పల్లి మండలం రోళ్లపాడు వద్ద 2016న నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ శంకుస్థాపన చేశారని నేటి వరకు తట్ట మట్టి కూడా తీయలేదన్నారు. ప్రాజెక్టు డిజైన్ మార్చి ఇల్లందు నియోజకవర్గానికి అన్యాయం చేస్తూ సత్తుపల్లి, వైరా ప్రాంతాలకు లబ్ది చేకూరేలా నిర్మాణం సాగిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం తక్షణమే రోళ్లపాడు ఎత్తిపోతల పథకాన్ని నిర్మించి ఇల్లందు నియోజకవర్గానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని లేనియెడల అనుబంధ ప్రజాసంఘాలతో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. అదేవిధంగా బయ్యారం పెద్ద చెరువును బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా చేసి కాలువల శాశ్వత మరామత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన రైతులందరికి ఎలాంటి షరతులు లేకుండా బంగారంపై తీసుకున్న రుణాలు కూడా రుణమాఫి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు సూర్నపు సోమయ్య, ఆలువాల వీరయ్య, ఆకుల రాజు, శ్రీనివాస్, రాజన్న, మధు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి భువనగిరి వార్త

# మృతుల కుటుంబాలను పరామర్శించిన గొంగిడి సునీత

మోటకొండూర్, (ప్రభాతవార్త) :



మోటకొండూర్ మండల పరిధిలోని అమ్మనబోలు గ్రామంలో ఇటీవల మృతిచెందిన సామదేశమ్మ, ఎం.డీ.జమాల్, క్యాసగల్ల నరసయ్య, సంపంగి నరసింహ కుటుంబాలను సోమవారం ఉమ్మడి నల్గొండ మాజీ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి పరామర్శించి వారిని మనోధైర్యాన్ని ఇచ్చి బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీస భిక్షపతి, నాయిని రామచంద్రారెడ్డి, బీస కృష్ణంరాజుగౌడ్, ఎర్ర మల్లేష్‌యాదవ్, పోలెపల్లి జ్యోతిలక్ష్మి స్వామి, కాసుల లవన్‌రెడ్డి, గొర్ల రాజుయాదవ్, సైరెడ్డి నర్సిరెడ్డి, సామ రవీందర్‌రెడ్డి, యాగమటి అంజిరెడ్డి, యాగమటి మోహన్‌రెడ్డి, బబ్బురి కృష్ణ, పన్నాల నర్సి రెడ్డి, క్యాసగల్ల కిష్టయ్య, కొలిపాక లక్ష్మన్, మందుల కరుణాకర్, బండి నర్సయ్య, క్యాసగల్ల సురేష్, సైరెడ్డి కృష్ణారెడ్డి, దాసరి సత్తిరెడ్డి, సామ జాన్‌రెడ్డి, లోట్ల ఎల్లారెడ్డి, సంపంగి ఐలయ్య, రామల్ల అజయ్, కానుగుల సాయి, కొల బద్రి, సంపంగి మల్లయ్య, క్యాసగల్ల రామ నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బియ్యం పంపిణీ

ఆలేరు, (ప్రభాతవార్త) :



ఆలేరు మున్సిపల్ పరిధిలో 7వ వార్డులో బొడ్డు గాలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడం ఈ విషయాన్ని తెలుసుకున్న ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సహకారంతో, ఏడో వార్డు ఇంచార్జ్ తాళ్ళపల్లి మహేష్ అధ్యక్షతన మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీస్వయంభు శివలింగమునకు ఘనంగా రుద్రాభిషేకములు



**మేళ్లచెరువు జూలై 29 ప్రభాతవార్త**

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస వ్యయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం సందర్భంగా శ్రీస వ్యయంభు శివలింగమునకు మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు, బిళ్వ అర్చనలు, పంచామృత అభిషేకములు, సహస్రనామ అర్చనలు, హారతులు, అన న్నప్రసాద వితరణ, దైవనామ స్మరణ భజనలు,గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. అన్నప్రసాద వితరణ దాతలు డాక్టర్ చిట్టిప్రోలు రవి మంజుల దంపతులను ఆలయ మర్యాదలతో ఆశీర్వదించి సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో శాగంరెడ్డి శంభిరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయ శర్మ, ఒరుగంటి నర్సింహారావు, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, కటకం కేశవరావు, మారం అమరప్రసాదరావు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


# రేషన్ కార్డుతో సంబంధం లేకుండా ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలి




**మఠంపల్లి జూలై 29 ప్రభాతవార్త**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి రైతుకు రేషన్ కార్డుతో సంబంధం లేకుండా రుణమాఫీ చేయాలని, ఏకకాలంలో రైతుల వ్యవసాయ రుణాలను మాఫీ చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మాలోతు బాలునాయక్ అన్నారు. సోమవారం మండలకే ంద్రంలో ఆ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంజరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి 8 నెలలు గడుస్తోందని రైతుల ఖాతాలలో జమ చేయాల్సిన రైతు రుణమాఫీ డబ్బు లను విధి విధానాల పేరుతో జాప్యం చేయడం సరికాదన్నారు. ఇటీవల ప్రభుత్వం రూ.1 లక్ష రుణమాఫీ చేసినప్పటికీ చాలా మంది రైతుల ఖాతాల్లో డబ్బు జమ కాలేదని రైతులు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని, ఎటువంటి ఆంక్షలు లేకుండా రైతుల రుణాలను పూర్తిస్థాయిలో మాఫీ చేయాలని, 2018 కంటే ముందు తీసుకున్న రైతుల రుణాలను కూడా మాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కమిటి సభ్యుడు సయ్యద్ రన్‌మియా, కంటు కోటయ్య, పొడిశెట్టి రాము, వీరబ్రహ్మాచారి పాల్గొన్నారు.

# లాండ్రీషాప్ యూనియన్ సమావేశాన్ని జయప్రదం చేయాలి



**హుజూర్‌నగర్‌రూరల్ జూలై 29 ప్రభాతవార్త**

ఆగస్ట్ 4న హుజూర్‌నగర్‌లో జరిగే పట్టణ లాండ్రీషాప్ యూనియన్ సమావేశానికి లా ండ్రీ షాప్ సభ్యులు అందరు పాల్గొని విజయవంతం చేయాలని సంఘ అధ్యక్షులు వడ్లానపు శ్రీను అన్నారు. సోమవారం రజక యూనియన్ ఆధ్వర్యంలో యూనియన్ కార్మికులందరి ఇండ్లకు వెళ్లి కలిసి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ లాండ్రీ షాప్ యూనియన్ కార్మికుల సమస్యలు పరిష్కరించుకునేందుకు భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక నిర్వహణకై4వ తేది సమావేశాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. అనంతరం సమావేశానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అలవాల ఉపేందర్,ఇందిరాల నర్సయ్య, వడా ్లనపు నరసింహారావు, ఇందిరాల రాంబాబు, దుగ్గి నర్సింహారావు, ఇందిరాల పిచ్చయ య్య, అలవాల మధు, అలవాల అంజి, శివ, ఇందిరాల శ్రీను ఆళ్ల వెంకటేశ్వర్లు, సభ్యులు పాల్గొన్నారు.

# ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేకర్ శోభారాణి దంపతుల ప్రత్యేక పూజలు

**-శ్రీ రామకృష్ణ సాయి మందిరం వద్ద వాహన పూజలు**

**-వేద ఆశీర్వచనం చేసిన అర్చక స్వాములు**

**-విశేష పూజలు, ఆలయ నిర్వహణ పట్ల ప్రశంసలు**



రాజాపేట మండల కేంద్రంలోని మహిమాన్విత, కోరిన కోరికలు తీర్చే శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయాన్ని ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు, టీఎంసీ అధినేత నంగునూరు చంద్రశేఖర్ శోభారాణి దంపతులు, నంగునూరు భారతమ్మ, గంగాభవానిలు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ, ఆలయ్ ట్రస్ట్ అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయంలోని వినాయక, శ్రీ వెంకటేశ్వర స్వామి, శివపార్వతులు, వాసవి అమ్మవారు, శ్రీకృష్ణుడు, సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి, శ్రీ షిరిడి సాయిబాబా, అయ్యప్ప, సుబ్రహ్మణ్యస్వామి నవగ్రహాలు స్వామివార్లకు స్వయంగా హారతి ఇచ్చి ప్రత్యేక పూజలు చేశారు. గోత్రనామార్చనలతో ఆలయ అర్చక స్వామి పూజలు చేసి శ్రీ స్వామివారి శేష వస్త్రం, పూలమాలతో సత్కరించి వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం నూతనంగా కొనుగోలు చేసిన వాహనానికి చంద్రశేఖర్ దంపతులు పూజలు చేశారు. త్వరలోనే శివలింగం, శ్రీ వాసవి అమ్మవారు, జంట నాగులు విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమానికి పనులు ప్రారంభించాలని ఆయన తెలిపారు. తన వంతు బాధ్యతగా పూర్తిగా సహకారం అందించనున్నట్లు నంగునూరు చంద్రశేఖర్, శోభారాణి దంపతులు చెప్పారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు వారిని, వారి కుటుంబ సభ్యులు నంగునూరు భారతమ్మ, గంగాభవానిలను సత్కరించారు.



# హుజూర్ నగర్ వార్త

# మహిళ సమాఖ్య జిల్లా కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయండి

**- జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.లక్ష్మి విజ్ఞప్తి**

**నేరేడుచర్ల జూలై 29 ప్రభాతవార్త**

ఈనెల 30న నేరేడుచర్లలో జరగనున్న మహిళ సమాఖ్య విస్తృత జనరల్ కౌని ్సల్ సమావేశాని ్న జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.లక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో కోరారు. నేరేడుచర్ల, పాలకీడు, గరిడేపల్లి మండలకేంద్రంగా మహిళ షీ టీంలు ఏర్పాటు చేయాలని, సూర్యాపేట జిలా కేంద్రంలో మహిళ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ఇటీవల జరిగిన శాసన సభ ఎన్నికల ప్రచారంలో నేటి ముఖ్యమంత్రి 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు రూ.2500లు ఇస్తామని చేసిన ప్రకటనను అమలు చేయాలని, దారిద్ర్యరేఖకు దిగువన జీవిస్తున్న మహిళలందరికీ రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లు కేటాయిం చాలని, నేరేడుచర్లలో ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకొన్న అందరికీ పట్టాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు కేటాయించాలని ఆమె కోరారు. గృహజ్యోతి పథకంలో ఇంకా అనేక మంది లబ్దిదారులకు ప్రభుత్వ పథకం అందుబాటులోకి రాలేదని వారందరినీ గుర్తించి 200 యూనిట్లలోపు విద్యుత్ వాడుకునే వారికి ఉచిత విద్యుత్‌తోపాటు రూ.500లకే గ్యాస్ పథకం అందుబాటులోకి వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. జిల్లా కౌన్సిల్ సమావేశానికి మహిళ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన, జిల్లా అధ్యక్షురాలు కోటమ్మ, ప్రధాన కార్యదర్శి దేవరం మల్లీశ్వరి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభు ్యడు ధూళిపాల ధనుంజయనాయుడు, మండల సిపిఐ కార ్యదర్శి యల్లబోయిన సింహాద్రి, పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డిలు హాజరవుతున్నారని తెలిపారు.

# సాగర్ నీటిని విడుదల చేయడం పట్ల బిజెపి హర్షం

**నేరేడుచర్ల జూలై 29 ప్రభాతవార్త**



శ్రీశైలం జలాశయం నుండి సాగర్ డ్యాంకు నీటిని విడుదల చేయడం పట్ల సోమవారం నేరేడుచర్ల బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థాని క శివాలయంలోని శివలింగానికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి స్టేట్ కౌని ్సల్ మెంబర్ బాల వెంకటేశ్వర్లు, బిజెపి మండల అధ్యక్షుడు పార్థనబోయిన విజయ్‌కుమార్, రాచకొండ రామకోటేశ్వరరావు, శంకర్‌రెడ్డి, ఒక్కిరెడ్డి, నాగిరెడ్డి, సురేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే హాస్పిటల్ ఉద్యోగి సత్యనారాయణ ఉద్యోగ విరమణ సత్కారం

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేటకు చెందిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ సోదరుడు నమిల సత్యనారాయణ గౌడ్ మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గంలోని రైల్వే హాస్పిటల్‌లో ఎస్ఆర్‌బైహెచ్‌ఏ ఉద్యోగిగా చక్కటి విధులు నిర్వర్తించి ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంగా రపత్యేక అభినందన సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.సునీల్ కుమార్, సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ఉద్యోగ సంఘ అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు. సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ఉపాధ్యక్షులుగా కూడా పదవికి న్యాయం చేశాడని కొనియాడారు.

# భూమి, ప్రజాస్వామ్యం, స్వాతంత్ర్యం కోసం పోరాడుదాం..!





**తెలంగాణ సాయుధ పోరాటమే మా మార్గం**

**భూస్వామ్య విధానం రద్దు కావాలి**

**దున్నేవానికి భూమి దక్కాలి**

**దేవులపల్లి వెంకటేశ్వరరావు, తరిమేల నాగిరెడ్డిల సంస్మరణ సభలో వక్తలు**

**కార్పొరేషన్, జులై 29, ప్రభాతవార్త:**

భూమి, ప్రజాస్వామ్యం, స్వాతంత్ర్యం కొరకు పోరాడాలని భూస్వామ్య విధానం రద్దు, దున్నేవాడికి భూమి దక్కాలి అనే డిమాండ్స్‌తో యుసిసిఆర్ఐ ఎంఎల్ గ్రామీణ పేదల సంఘం ఏర్పాటు వాదులు కామ్రేడ్ దేవులపల్లి వెంకటేశ్వరరావు, తరిమేల నాగిరెడ్డిల సంస్మరణ సభ ఘనంగా ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగింది. ఈ సభకు హాజరు అయిన నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి సభను ప్రారంభించారు. భారతదేశంలో విప్లవ ప్రజా ఉద్యమాల ద్వారా ప్రజల మౌలిక సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. ఈ ప్రజా ఉద్యమంలో ప్రజలందరూ పాల్గొని భారత విప్లవం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. గత బిఆర్ఎస్ పాలకులతో సమస్యలన్నీ పరిష్కారమవుతాయి అనుకున్న పేదలకు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఆగిపోయిందని, 10ఏళ్లలో సాధించేదేమి లేదన్నారు. మాట ఇవ్వడం తప్ప అమలు చేయలేదని, కాంగ్రెస్ పార్టీ భిన్నమైన పాలన ఇస్తామని చెప్పి దొందు దొందుగానే పాలన చేస్తున్నారన్నారు. పోడు భూముల సమస్యలు, ఇళ్ల స్థలాల సమస్యలు ఏ ఒక్కటి పరిష్కారం కాలేదన్నారు. ప్రజా సమస్యలపై పోరాడుతుంటే పోలీస్ స్టేషన్‌లో బందిస్తున్నారని కోర్టు ఆదేశాలను సైతం పోలీసులు, రెవిన్యూ అధికారులు లెక్కచేయడం లేదని రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, భూకబ్జాదారులకు పోలీసులు కొమ్ముకాస్తూ మా నాయకులను అక్రమ అరెస్టులు చేస్తున్నారన్నారు. అక్కడ స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని, ఇంటిపన్నులున్నా, ఆధారాలు ఉన్నా, కరెంట్, నీళ్లు, రోడ్లు సౌకర్యాలు మెరుగుపర్చడం లేదన్నారు. చట్టాలు డబ్బున్నవారికి చుట్టాలుగా పనిచేస్తున్నాయని అన్నారు. మేం మా వద్ద నివశిస్తున్న జనాభా వద్ద లక్షల్లో వసూల్ చేసిన మాట నిజమే దానికి చట్టాన్ని గౌరవించని మీలాంటి రెవిన్యూ, పోలీస్, మున్సిపల్ అధికారులే కారణమని అన్నారు. వందల ఎకరాల భూముల్ని పేదలకు పంచిన చరిత్ర మా పార్టీకి ఉందని వారు అన్నారు. ఏళ్ల నుండి ఆ గుడిసెల్లో కారు చీకట్లో, త్రాగునీళ్ల లేక పాములతో, తేళ్లతో, విష సర్పాలతో జీవితం గడుపుతున్నా మీకు పట్టింపు లేదని, గత 10ఏళ్లుగా జనాల గొంతు తడపడం కోసం కారు చీకట్లు తొలగించడం కోసం, రహదారుల కోసం, విద్యకోసం, వైద్యం కోసం కోట్లు ఖర్చుపెట్టామని,నాటి నుంచి నేటి వరకు మా పాలన మేము చేసుకుంటున్నాం కాబట్టే అంత ఖర్చు అయిందని స్పష్టం చేశారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మాకు డబ్బులు వసూల్ చేయాల్సిన అవసరం లేదని, మా పార్టీ చరిత్ర ఏ ఒక్క పేదవాడికి అన్యాయం చేసిన దాఖలాలు లేవని అన్నారు. ప్రభుత్వాధికారులు ఇప్పటికైనా వినోభవకాలనీలో వసతులు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి కామ్రేడ్ కల్లి ఎర్రబాబు యుసిసిఆర్ఐ పార్టీ నాయకులు అధ్యక్షత వహించగా ఈ సభలో ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ డా.జతిన్‌కుమార్, గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్నెబోయిన వెంకటాద్రి, గ్రామీణ పేదల సంఘం అధ్యక్షుడు పడిగా ఎర్రయ్య, యుసిసిఆర్ఐ రాష్ట్ర నాయకులు పోలెబోయిన ముత్తయ్య, ఒపిడిఆర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దండా లింగయ్య, ఐసిఎపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్వతరెడ్డి, గ్రామీణ పేదల సంఘం జిల్లా కార్యదర్శి కత్తి రామచంద్రయ్య, ఒపిడిఆర్ ఖమ్మం జిల్లా కార్యదర్శి బాణాల లక్ష్మణాచారి, ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ రాష్ట్ర కార్యదర్శి కల్లి లెనిన్‌లు పాల్గొన్నారు. నవోదయ కళాకారులచే విప్లవ జేపి గీతాలు, నాటికలు, పల్లె సుద్దులు నిర్వహించారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సంస్మరణ సభను విజయవంతం చేశారు.

## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వికలాంగులపై చిన్నచూపు

**నర్సంపేట, జులై 29, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వికలాంగులను చిన్నచూపు చూడటం జరుగుతుందని నర్సంపేట వికలాంగుల హక్కుల జాతీయ వేదిక సంఘం నర్సంపేట పట్టణ అధ్యక్షుడు చిలువేరు శంకర్ అన్నారు.ఐఎస్ స్మితా సబర్వాల్ అధికారి వికలాంగులను కించ పరిచే విధంగా మాట్లాడుతూ ఒక ప్రభుత్వ అధికారి వికలాంగుల మనోభావాలె దెబ్బతీసేలా చేశారన్నారు నోటికి వచ్చినట్లు మాట్లడం బాగా అలవాటు అయిందన్నారు



## ఇన్ఫినిక్స్‌కు ఎస్బిఐటి విద్యార్థుల ఎంపిక

**ఖమ్మం విద్యావిభాగం, జులై 29, ప్రభాతవార్త:**

విద్యార్థులు ఒక నిర్దిష్ట లక్ష్యాన్ని కలిగి ఉండాలని ఎస్‌బిఐటి కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీ అయిన ఇన్ఫినిక్స్‌కు తమ కళాశాల నాలుగో సంవత్సరం విద్యార్థినులు మనీషాయాదవ్, రమ్యశ్రీ ఎంపిక కావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగం కేవలం భద్రతను మాత్రమే కాకుండా బాధ్యతని కలిగిస్తుందని వారు ఈ సందర్భంగా తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ఈ నియామక పరీక్షలలో వివిధ కళాశాల విద్యార్థులు హాజరయ్యారని, నాలుగు దశలలో నిర్వహించిన పరీక్షలలో తమ విద్యార్థులు ప్రతిభను కనబరిచారని కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ జి.ధాత్రి తెలిపారు. ఇన్ఫినెన్స్ సంస్థలో జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలప్ ఉద్యోగానికి గాను వీరికి వార్షిక ఆదాయంగా 4.5లక్షలు అందుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రాజ్‌కుమార్, వైఎస్ ప్రిన్సిపల్ అమిత్‌బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్ గంధం శ్రీనివాసరావు, శివ ప్రసాద్, ప్రవీణ్‌కుమార్, రవీంద్రబాబు, శ్రీనివాసరావు, టిపిఓయన్ సవిత, కోఆర్డినేటర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపన్నహస్తం కోసం ఎదురుచూపు

**- పార్కిన్సన్స్ వింతజబ్బుతో ఐదేళ్లుగా సహజీవనం**

**- ఆపరేషన్‌కు రూ.19 లక్షలు అవుతుందన్న వైద్యులు**


**- భారంగా మారిన కుటుంబ పోషణ కోసం**

**- దాతలు సాయం చేస్తే బ్రతికే అవకాశం**



**పాల్వంచ, జులై 29 - ప్రభాతవార్త:**

"ఆ కుటుంబంలో ఎప్పుడు చిరునవ్వు... సంతోషాలే వెల్లి విరిసేవి... ఇద్దరు పిల్లలతో భార్యాభర్తలిద్దరూ ఎంతో ఆనందంగా ఉండే వారు... భర్త వెల్డింగ్ షాపు నడుపుకుంటూ కుటుంబ పోషణ చేసేవారు. పిల్లల ఆలనా పాలనా వారి అవసరాలు తీర్చడంతో పాటు కుటుంబ అవసరాల కోసం ఆయనే కష్టపడి సంపాదించేవారు. ఎప్పుడూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా గడిచిన కుటుంబం ఇప్పుడు దయనీయ స్థితికి చేరుకుంది. కుటుంబ పోషణ మరింత భారమైంది... ఏం చేయాలో తెలియని స్థితి. అసలు తనకు ఏమైందో కూడా తెలియదు... ఎప్పుడూ చలాకీగా, అందరితో కలిసి మెలిసి ఉండే వ్యక్తి ఒక్కసారిగా కుప్ప కూలిపోయాడు. కాళ్లు చేతులు పనిచేయకుండా అయిపోయాయి... ఎలాంటి చెడు అలవాట్లు కూడా లేని తనకు ఇదేంటి వింతరోగం వచ్చిందంటూ అందరూ కుదేలయ్యారు.. తీరా వైద్యులు పరీక్షించిన తర్వాత తెలిసిన విషయం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది... "పార్కిన్సన్" అనే కొత్త వ్యాధికి తాను గురైనట్లు తెలిసిన తర్వాత ఏం చేయాలో తెలియదు, ఎలా, తమ పరిస్థితి ఏం టి... అసలు కుటు ంబ పోషణ ఎలా అనుకొని బాధ పడుతుంటే సుఖం తోనే కాదు.. కష్టంలో కూడా తాను తోడుగా ఉంటానంటూ భార్య కుటుంబ పోషనకు నడుం బిగించింది. ముందుకొచ్చి నిలబడింది. కష్టాన్ని సైతం ఎదురించాలని అనుకున్నారు కానీ వచ్చిన జబ్బును నయం చేయాలంటే రూ.19 లక్షలు ఖచ్చితంగా కావాల్సిందే అని తెలియడంతో ఆందోళనలో పడ్డారు. భార్య షాపులో పనిచేసి తీసుకొచ్చే డబ్బులు ఆయన మెడిసిన్‌లకు కూడా సరిపోవడం లేదు. ఇక కుటుంబ పోషణ కూడా అంతంత మాత్రంగానే ఉంది. మంచానపడ్డ భర్త, కుమారుడు, కుమార్తెను పోషించి బతుకుబండిని లాగాలంటే ఆమె ఎంతో ఇబ్బంది పడుతోంది. ఎవరైనా దాతలు మా స్థితిని చూసి జాలి పడతారేమో, ఏ దేవుడైనా కరుణించి తమకు సాయం చేస్తారో అంటూ వేడుకుంటున్నారు.



**- ఆపన్నహస్తం కోసం ఎదురుచూపు...**

పాల్వంచ పట్టణంలోని తెలంగాణ నగర్‌కు చెందిన బొల్లెద్దు కిషోర్ అనే వ్యక్తి వృత్తిరీత్యా వెల్డింగ్ షాపు పని చేసుకుంటూ జీవిస్తుండేవారు. ఇతనికి ఒక బాబు, ఒక పాప ఉన్నారు. ఇతని భార్య ప్రస్తుతం షాపులో పనిచేస్తూ వీరిని సాదుతోంది. ఈ బొల్లెద్దు కిషోర్‌కు ఐదేళ్ల క్రితం ఉన్నట్టుండి కాళ్లు, చేతులు సరిగా పనిచేయకపోవడంతో ఖమ్మం, హైదరాబాద్‌లోని పలు హాస్పిటల్స్‌కు తిప్పారు. కానీ చాలా చోట్ల అసలు వ్యాధి ఏంటో కూడా బయట పడలేదు. చివరికి హైదరాబాద్ సిటీ న్యూరో హాస్పిటల్‌లో పార్కిన్సన్స్ వ్యాధి అని బయట పెట్టారు. ఈ వ్యాధికి చికిత్స చేయాలంటే గుండెలో ఒక యంత్రం అమర్చి దాని నుంచి మెదడు నరాలకు అను సంధానం చేస్తే అప్పుడు కాళ్లు చేతులు సరిగా పనిచేస్తా యని చెప్పారు. ఈ ట్రీట్‌మెంట్‌కు రూ.19 లక్షలు అవుతాయి అంటున్నారు. ఇపుడున్న పరిస్థితిలో భార్య పనిచేసే ఇదనదరు పిల్లలు, భర్త బతుకుతున్నారు. ప్రస్తుతం మందులు వాడా నికి చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ కుటుంబ పెద్ద ఇలా కావడంతో చాలా ఇబ్బంది పడుతు న్నారు. వైద్యం కోసం ప్రభుత్వం, పెద్దలు, దాతలు సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. దాత లు ఎవరైనా సాయం చేయాలంటే బి.కిషోర్ - ఫోన్‌పే నంబర్ 9848433009కు పంపించాలని, మీరు పంపించే సాయం తన జీవితాన్ని, తన కుటుంబాన్ని బతికిస్తుందని బాధితుడితో పాటు కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

## రాయలకు ఘన సన్మానం

**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త:**



రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ గ్రానైట్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు రాయల నాగేశ్వరరావును ఖమ్మం గ్రానైట్స్ ట్రేడర్స్ అండ్ మార్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సోమవారం అసోసియేషన్ నాయకులు నాగేశ్వరరావును ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ గ్రానైట్ పరిశ్రమ అభివృద్ధికి ఎంతో కృషి చేసిన నాగేశ్వరరావు రాష్ట్ర గిడ్డంగుల అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా నియమించబడటం సంతోషకరం అన్నారు. రాయల అండదండలు గ్రానైట్ రంగానికి ఎల్లవేళలా ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ సలహాదారు, ఏ.నరేందర్, అసోసియేషన్ అధ్యక్షులు కిషన్, ప్రధాన కార్యదర్శి ఎస్‌కె.జానీ, నాయకులు వెంపటి ఉపేందర్, బండి కృష్ణారావు, బుర్ర కృష్ణ, ఎస్కె రహీం, నవీన్, కత్రం శేషగిరి, ఇనుగుర్తి శంకరాచారి, నరసింహారావు, శ్రీకాంత్, భద్రం వీరితో పాటు మరో నలుగురు ఈసీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి జీవితంలో ఉపాధ్యాయుడు దేవుడితో సమానం

- మాజీ మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్

**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త :** ప్రతి విద్యార్థి జీవితంలో ఉపాధ్యాయుడు దేవుడితో సమానమని మాజీ మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్ ఉద్ఘాటించారు. సోమవారం నగరంలోని ఆరవ డివిజన్‌లో గల సదశివపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గర్శకుర్తి రవీందర్ పదవి విరమణ సందర్భంగా వారి మిత్రబృందం సన్మానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిధిగా హాజరైన మాజీ మేయర్ మాట్లాడుతూ .. ప్రతి పిల్లవాడు తల్లి ఒడి నుంచి సరాసరిగా ఉపాధ్యాయుని సంరక్షణలోకి వెళ్లిపోతారని, బిల్ కలెక్టర్ నుంచి బిల్ క్లింటన్ వరకు ఉపాధ్యాయుల చేతిలో విద్యాభ్యాసం చేసిన వారే ఈ సమాజాన్ని అన్ని విధాలుగా తీర్చిదిద్దిన ఘనత ఉపాధ్యాయులకే చెల్లుతుందని, విద్యార్థులకు మంచి మార్గదర్శకత్వాన్ని అందించడమే కాకుండా వారు అసాధారణ వ్యక్తులుగా మారడానికి సహాయపడుతుందని అన్నారు. ఉపాధ్యాయులే ఈ సమాజంలో అందరూ ఆరాధించే, గౌరవించే గురువులు అని కొనియాడారు. పదవి విరమణ పొందుతున్న గర్శకుర్తి రవీందర్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని, తన శేష జీవితాన్ని ఆనందమయం కావాలని భగవంతుడిని కోరుతున్నారనని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు



హరిప్రసాద్, పలు ఉద్యోగ, ఉపాధ్యాయల సంఘాల నాయకులు, పీఆర్‌టీయూ నాయకుడు జీవన్‌రెడ్డి, ఎస్‌జీటీ నాయకులు మహిపాల్‌రెడ్డి, డీడీఎఫ్ నాయకుడు చంద్రమౌళి, మానకొండూర్ ఎంఎన్‌వో శ్రీనివాస్, మన్నెంపల్లి మాజీ ఉపసర్పంచ్ పొన్నం అనిల్‌గౌడ్, గర్శకుర్తి విద్యసాగర్, తిరుపతయ్య, గన్నేరువరం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## గోవింద్‌పల్లిలో వరుస దొంగతనాలు

### భయబ్రాంతులకు గురి అవుతున్న ప్రజలు

**జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :** పట్టణంలో గల గోవింద్‌పల్లి 6వ వార్డులో వరుసగా దొంగతనాలు జరుగుతున్నాయి. బుధవారం రోజున మూడిళ్లలో తాళాలు పగలగొట్టగా ఎలాంటి వస్తువులు గాని నగదు గాని బంగారం లేవు. గురువారంలో దొంగలు బీభత్సం సృష్టించారు. ఇంటికి వేసిన తాళాలు పగలగొట్టి 15 తులాల బంగారం నాలుగు లక్షల నగదు 2 వేలు సిసి కెమెరాలు దొంగిలించిన విషయం తెలిసిందే. రెండు రోజులు దొంగలు గోవింద్‌పల్లిలోనే తిరగడంతో దీంతో వార్డులోని ప్రజలు భయబ్రాంతులకు గురవుతున్నారు. అయినా పోలీసులు గస్తీ చేయకపోవడంపై స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా గోవింద్‌పల్లిలో దొంగల కారణంగా ఆస్తి నష్టం ప్రాణ నష్టం జరగకముందే పోలీసులు రాత్రి వేళలో వస్తే తిరగాలని గోవింద్‌పల్లి ప్రజలు కోరుతున్నారు.

## సర్వీసింగ్ షాప్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతిలక్ష్మణ్

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణంలోని మోచి బజార్ ప్రాంతంలో నూతన ఫ్రీజర్ రిఫ్రిజిరేటర్ రిపేర్ సర్వీసింగ్ షాప్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్ బొట్ల జగదీశ్, తోట మల్లికార్జున్, మైనార్టీ నాయకులు తదితరులున్నారు.



## ముత్యాలమ్మ తల్లిని దర్శించుకున్న వెలిచాల



**కరీంనగర్‌టౌన్, ప్రభాతవార్త :** కరీంనగర్ పట్టణ పద్మనగర్ డివిజన్‌లోని మానేరు డ్యాం కట్ట దగ్గర గల ముత్యాల పోచమ్మ తల్లిని కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ప్రజల సుఖసంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడి పంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలియజేశారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, కరీంనగర్ జిల్లా అసెంబ్లీ ఇంచార్జ్ పురుమళ్ల శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులుగౌడ్, కరీంనగర్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ మడుపు మోహన్, ఆలయ చైర్మన్ గడ్డం శ్రీరాములు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేత రవీందర్‌రెడ్డిని పరామర్శించిన వెలిచాల



**కరీంనగర్‌టౌన్, ప్రభాతవార్త :** కరీంనగర్ పట్టణంలోన తీగలగుట్టపల్లి డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు మూల రవీందర్‌రెడ్డి మాతృమూర్తి మూల సుగుణ ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు రవీందర్‌రెడ్డిని ఇంటికి వెళ్ళి పరామర్శించారు. మూల సుగుణ చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. వారి కుటుంబాలని దేవుడు మనోధైర్యం ప్రసాదించాలని, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వెలిచాల వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మకర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులుగౌడ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భగవతిలో సాంప్రదాయ గోరింటాకు వేడుకలు




**కరీంనగర్‌టౌన్, ప్రభాతవార్త :** ఆషాడ మాసపు ప్రత్యేకత అయిన గోరింటాకు వేడుకలను భగవతి పాఠశాలలో సోమవారం విద్యార్థినిలు జరుపుకున్నారు. సృజనాత్మకత వెల్లివిరిసేలా వారి వారి డిజైన్లను అరచేతులలో ఆవిష్కరింపజేశారు. సాంప్రదాయం ఉట్టి పడేలా గోరింటాకు, దాని యొక్క ప్రాముఖ్యత, ఆషాడ మాసంలో పెట్టుకోవడం వలన కలిగే ప్రయోజనాల గురించి వివరిస్తూ ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు విద్యార్థులకు గోరింటాకు పోటీలలో పాల్గొని తమ ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ బీ.రమణరావు విద్యార్థినిలందరిని, వారిలో ఉన్న సృజనాత్మకతను కొనియాడారు. విద్యతో పాటు ఇలాంటి సృజనాత్మకత దిశగా ఆలోచన విధానాన్ని పెంచుకుంటూ మన సాంప్రదాయం పట్ల అవగాహనను కలగచేసుకోవాలని సూచించారు.

## జమ్మికుంట-హైద్రాబాద్ సూపరి లక్సరీ ఎక్స్‌ప్రెస్ ఆగష్టు మొదటి వారంలో ప్రారంభం

- ప్రణవ్‌కు హామీ ఇచ్చిన రవాణా మంత్రి పొన్నం..సర్వత్ర హర్షం





**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా వ్యాపార కేంద్రమైన జమ్మికుంట పట్టణం నుండి రాష్ట్ర రాజదాని హైద్రాబాద్ నగరానికి గత కొంత కాలంగా ఎక్స్‌ప్రెస్ బస్సులు నిలిచిపోవడంతో.. నెల రోజుల క్రితం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లిన విషయం విధితమే. విద్యా సంవత్సరం ప్రారంభం కావడం.. ఉన్నత విద్యలు చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు, వ్యాపార వర్గాలు, ఆసుపత్రులకు వెళ్లే మధ్యతరగతి పేద ప్రజలు రైలు బండ్లు వెళ్లిపోవడంతో అష్టకష్టాలు పడుతున్నారు. బస్సులు లేక బాధపడుతున్న సంఘటనపై మంత్రి ఇచ్చిన హామీపై సోమవారం వార్త దినపత్రికలో " హైద్రాబాద్ బస్సులు ఏమైనవి మంత్రి గారు..? " అన్న శీర్షికతో ప్రచురితం కావడం జరిగింది. వార్త దినపత్రికలో వచ్చిన వార్త క్లిప్పింగులు సామాజిక మాధ్యమాలలో దశ..దిశలా.. వ్యాపించడంతో పాటు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ వెంటనే చొరవ తీసుకుని.. హైద్రాబాద్‌లో ఉన్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి, జమ్మికుంట ప్రాంత ప్రజల బస్సు అవసరాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు.



కొద్ది రోజుల క్రితమే బస్సును ప్రారంభించడానికి ఏర్పాట్లు చేసినప్పటికి హుజురాబాద్ డిపో మేనేజర్ సస్పెండ్ కావడం, దీనికి ప్రణాళిక రూపొందించకపోవడం వల్ల జాప్యం జరిగిందని, కొత్తగా డిపో మేనేజర్ వచ్చి బాధ్యతలు చేపట్టడం జరిగిందని, ఇక గతంలో ఉన్న మాధిరిగానే, పాత టైంటేబుల్ మాధిరిగానే జమ్మికుంట-హైద్రాబాద్ బస్సు సర్వీసులు యదావిధిగా జరుగుతాయని కాంగ్రెస్ నేత ప్రణవ్‌బాబు తెలపడంతో జమ్మికుంటలో హర్షం వ్యక్తం అవుతుంది. హుజురాబాద్-జమ్మికుంట రూట్‌లో పొట్టి బస్సుల స్థానంలో మరిన్ని బస్సుల సంఖ్య పెంచి, 50మంది సీట్ల కేపాసిటి ఉన్న పెద్ద బస్సులను అదనంగా వేయ్యడానికి మంత్రి హామీ ఇచ్చినట్లు ప్రణవ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆర్టీసీకి ఆధాయానిచ్చే డిపోలలో హుజురాబాద్ డిపో ఉండడం గర్వకారణమని ప్రణవ్ పేర్కొన్నారు. రాత్రి 10గంటల తర్వాత హుజురాబాద్ నుండి జమ్మికుంటకు ఒక ఆర్డినరీ బస్సు వేయ్యాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నిత్యం జమ్మికుంట పట్టణం, పరిసర ప్రాంతాల నుండి హైద్రాబాద్‌కు 300-500మంది రైళ్లలో ప్రయాణిస్తున్నారని, రైలు బండ్లు మూడోవ లైన్ నిర్మాణం వల్ల నెలల తరబడి రైళ్లను రద్దుచేయడం ఆలస్యంగా నడవడంతో ప్రయాణికులకు హైద్రాబాద్‌కు ఉదయం వెళ్లి, రాత్రికి తిరిగివచ్చే అవకాశాలు లేకపోవడంతో ఈ ప్రాంత ప్రయాణికులు కేవలం ఆర్టీసీ బస్సులపైననే ఆదారపడుతున్నారు. ఆర్టీసీ అధికారులు సూపర్ లక్సరీ బస్సులు నడపడం వల్ల మహిళలకు ఉచిత ప్రయాణం జరగదు.. దీనితో అధికారులు ఆశించిన ఆదాయం కూడా సమకూరుతుందని వ్యాపారవర్గాలు పేర్కొంటున్నాయి. తిరిగి బస్సులను ప్రారంభిస్తున్న రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌కు, కాంగ్రెస్ నేత ప్రణవ్‌కు పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆ ఆలయం 800 ఏళ్ల క్రితం నిర్మాణం భారతీయ మేధస్సుకి చిహ్నం

## అంతు చిక్కని నీడ, సైన్స్‌కు సవాల్





నల్లగొండ అర్బన్, జూలై 29, ప్రభాతవార్త : సూర్యకాంతి, వెలుతురుతోనే నీడ సాధ్యం, సాధరణంగా నీడ అనేది వెలుతురుకు వ్యతిరేకంగా పడుతుంది. ఆనీడ సూర్యుని గమనంతోపాటు మారుతూ ఉండటం సహజం. అలాంటి నీడను సూర్యుని కదలికతో సంబంధం లేకుండా ఒకే చోట ఒకే నీడలా బంధించడం సాధ్యమవుతుందా? అలాంటి ఆశ్యర్యాన్ని అద్భుతాన్ని ఈ ఆలయంలో చూడబవచ్చు. ఈ ఆలయంలో మాత్రం గర్బ గుడి ముఖద్వారం ముందు రెండు స్తంబాలున్నా సూర్యరశ్మితో సంబంధం లేకుండా అన్ని వేళలా ఒకే స్తంభాకార నీడ పడుతుంది. వెలుతురు ఉన్నంతసేపు రోజంతా ఆ నీడ కదలకుండా నిశ్చల స్థితిలో ఉంటుంది. భారతీయ వాస్తు శాస్త్రం గొప్పతనానికి నిదర్శనంగా నిలిచే ఈ అంతు చిక్కని వింత ఆలయం ఎక్కడ ఉందో తెలుసుకోవా లంటే తెలంగాణాలోని నల్లగొండ జిల్లాకు వెళ్లాల్సిందే.. "భారతీయ వాస్తు శిల్పకళాలంటే, శిల్ప కళా చాతుర్యములో సాంకేతిక విజ్ఞానాన్ని మిళితంచేసి అలనాటి కాకతీయులు కుందూరు చోళులు దేవాలయాలు నిర్మాణ శైలిలో అద్భుతాలు సృష్టించారు. నల్లగొండ సమీపాన పానగల్‌లోని శ్రీచామాసోమేశ్వరాలయాన్ని 800ఏళ్ల క్రితం కందూరు చాళుక్య రాజైన ఉదయభానుడు నిర్మించారని చరిత్రకారులు చెబుతున్నారు". మూడు గర్భాలయాలతో ఈ ఆలయం త్రికూటాలయంగా ప్రసిద్ధి పొందింది. ఈ ఆలయంలో పడమరవైపు ఉన్న గర్భగుడి ముఖద్వారం ముందు రెండు స్తంభాలున్నా.. గర్బగుడిలోని శివలింగం మీదుగా నీడ కనిపిస్తుంది ఆ నీడు వెలుతురు ఉన్నత సేపు ఒకేచోట నిశ్చలస్థితలిఓ ఉంటుంది. సూర్యుడి గమనం మారినా ఆనీడలో ఎలాంటి మార్పు కనిపించదు. ఈ నీడ సూర్యుడి వెలుతురుతో సంబంధంలేకుండా ఒకే చోట స్థిరంగా కనిపిస్తుంది. ఆ నీడ ఏ వస్తువుదనే విషయం ఇప్పటికీ అందు చిక్కలేదు. ఆలయంలోని రెండు స్తంభాల్లో ఒకదాని నీడై ఉండొచ్చని భావించినా,.. ఒకేనీడరెండు స్తంభాలకు మధ్య ఉందే గర్భగుడిలోని విగ్రహం వెనుక వైపు పడుతోంది. దీంతో ఆనీడ దేనిదనేది అందు చిక్కని ప్రశ్నగా మారింది. ఎంతో మంది చరిత్రకారులు ఈ ఆలయాన్ని పరిశీలించి అంతుచిక్కని రహస్యాన్ని మాత్రం చేదించలేకపోయారు. పది శతాబ్దాలపైబడి ఎవరికి అందుచిక్కని రహస్యంగా ఉంది. ఆ ల య ం లో ని మూడు గర్బగుడులు ఒకే రీతిగా ఉంటాయి. యితే పడమటి గర్బగుడిలో మాత్రమే ఈ నీడ కనిపిచడం ఇది దేవుడి మాయ అని భక్తులు నముువ ుతున్నారు. ఈ ఆలయం ఆలనాటి రాజుల ఇంజనీరింగ్, అద్భుత నిర్మాణ శైలికి ప్రజ్ఞాపాటవాలకు తార్కాణం. ప్రపంచంలో ఇలాంటి నిర్మాణం మరెక్కడా లేదని చరిత్ర చెబుతోంది. అనాటి రాజుల కళాతృష్ణకు



శిల్పుల అపార మేధాసంపత్తికి నిలువెత్తు సాక్ష్యంగా ఈ ఆలయం నిలుస్తోంది. చరిత్రకారులు చెబుతున్నారు. భారతీయ ప్రాచీన సాంస్కృతిక సంపదగా వెలుగుతున్న ఆ అపూర్వ నిర్మాణం శ్రీ ఛాయా సోఎమేశ్వరాలయం అని చరిత్ర పేర్కొంది.

పరమ రహస్యం శ్రీ శ్రీ శ్రీ ఛాయా సోమేశ్వరాలయం : భారత దేశ చరిత్ర ప్రాచీనమైనది. మ హోన ్నతమైనది. అన టా నికి నిలువెత్తు సాక్ష్యాలు ఎన్నో ప్రాంతాలలో జరిపిన పురావస్తు తవ్వకాలు. అంటివి మన తెలుగు రాష్ట్రాల్లో ఒకటైన తెలంగాణ రాష్ట్రంలోఇ నల్లగొండ జిల్లాలో కలవు. ఏంటా ప్రదేశం? అసలు ఏముంది అక్కడ? తెలుసుకోవాలంటే దీని గురించి చెప్పాల్సిందే! తెలంగాణ రాష్రంలోని నల్లగొండ పట్టణానికి కేవలం మూడు కిలోమీటర్ల దూరంలో పానగల్లు అనే గ్రామం కలదు. అక్కడ చాయా సోమేశ్వర ఆలయం చాలా ప్రసిద్ధికెక్కింది. ఈ ఆలయంలో మరెక్కడా కనిపించని విశేషం ఉన్నది. అదేమిటంటే గర్భాలయంలోని శివలింగాన్ని నీడ (ఛాయ) కప్పెయడం. ఒకనాటి కాతీయ సామంతులైన కందూరు చోళులు క్రి.శ. 10, 11వ శతాబ్ధంలో ఈ ఆలయాన్ని నిర్మించినట్లు అక్కడి ఆధారాల వల్ల తెలిసింది. వీరికి రాజధాని కూడా ఇప్పుడున్న పానగల్లు గ్రామం నల్గొండ పట్టణానికి 65 కి.మీ. దూరంలో ఉన్నది. ఈ సమాంతులు అప్పట్లోనే అనేక ఆలయాలను అత్యద్భుతంగా నిర్మించారు. అందులో ఇదొకటి. మిగితావి ఇంకావెలుగులోకి రాలేదు. స్టేట్ పురావస్తు శాఖ, భారత పురావస్తు శాఖ సంయుక్తంగా వెలికితీత పనుల్లో నిమగ్నమై ఉన్నారు. ఇది ఫలిస్తే తెలంగాణ చరిత్ర గురించి కొంతమేరకు అవగాహన రావచ్చు.

ప్రత్యేకత :ఛాయాసోమేశ్వర ఆలయం చుట్టూ ఎనిమిది వైపుఆ చిన్న చిన్న మండపాలు వీటి చుట్టూ మూడు గర్భగుడులు ్న దేవాలయం ఉంటుంది. దీనినే త్రికూటాలయం అంటారు. వింత : గర్భాలంలో శివలింగం నడుం లోతు నీళ్లల్లో ఉంలుంది. ఈ నీల్ళు అన్ని కాలాల్లో అదే లోతులో ఉండటం ఓ విచిత్రం ఈ నీళ్లలో మునిగిన శివలింగపై స్తంభాకారం అఓ నీడ సూర్యోదయం నుండి సూర్యాస్తమం వరకు మారకుండా అదే స్థితిలో నిశ్చలంగా పండుతుంది. ఇది వింత కాకపోతే మరేది..! ఆలయానికి దగ్గరోలని చెరువులో నీరు ఉంటే గర్భాలయంలో కూడా నీరు ఉబికి రావటం వింత

---

## మెరుగైన సేవలు అందించాలి

### -డిఆర్‌డిఏపిడి ఏం.ఏ కృష్ణన్

భువనగిరి (ప్రభాతవార్త):




గ్రామస్థాయి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో మరిన్ని మెరుగైన సేవలు అందించడానికి అధ్యయనాలు తోడ్పడుతాయని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.ఏ.కృష్ణన్ తెలిపారు. సోమవారం సెంట్రల్ సెక్రటేరియల్ సర్వీసెస్ సంబంధించి 24 మంది అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్లు గ్రామ సందర్శన కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించారు. సోమవారం నుండి ఆగస్టు 2వ తేదీ వరకు ఐదు రోజులపాటు జిల్లాలోని మండలాలోని గ్రామాలలో గ్రామానికి ఐదుగురు సభ్యులు చొప్పున ఐదురోజుల పాటు క్షేత్రస్థాయిలో అధ్యయనాన్ని కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో శోభారాణి, మర్రి చెన్నారెడ్డి, మానవ వనరుల అభివృద్ధి సంస్థ ప్రతినిధి పి.వెంకటేశ్వర్లు, జిల్లా భూగర్భ జల శాఖ అధికారి జ్యోతి కుమార్, ఇడిఎస్‌సీ కార్పొరేషన్ శ్యాంసుందర్, జిల్లా ఎస్‌సీ అభివృద్ధి అధికారి జయపాల్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా సహకార శాఖ అధికారి ప్రవీణ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అడిషనల్ డిఆర్‌డిఓ సురేష్, మండల అభివృద్ధి అధికారులు, ఏపీడీలు పాల్గొన్నారు.

---

## రఘునాథపురం మండల తీర్మానాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టాలి

### -రఘునాథపురం బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ

రాజాపేట (ప్రభాతవార్త):



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రఘునాథపురం గ్రామాన్ని మండలంగా ప్రకటిస్తామని కానంరగెస్ పార్టీ పెద్దలు ఇచ్చిన హామీని నెరవేర్చాలని రఘునాథపురం గ్రామ బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ డిమాండ్ చేసింది. సోమవారం రఘునాథపురం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆలేరు నియోజకవర్గంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం చేయాలని డిమాండ్ ఇప్పటివరకు అసెంబ్లీలో వినిపించలేదని, మరో ఐదు రోజులు అసెంబ్లీకి గడువు ఉన్నందున రఘునాథపురం మండల డిమాండ్‌ని ప్రభుత్వం ముందు ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు కొండం రాజు, మాజీ సర్పంచ్ గుర్రం సిద్దిరాములు, మాజీ ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్ గౌడ్, నియోజకవర్గ బీఆర్ఎస్ యువజన ప్రధాన కార్యదర్శి కటకం స్వామి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కటకం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

---

## అసెంబ్లీ ముట్టడిని విజయవంతం చేయాలి

### -మాజీ సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి

రాజాపేట (ప్రభాతవార్త):



మాజీ సర్పంచిల బకాయి బిల్లులు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని, లేనిపక్షంలో ఆగస్టు 2న అసెంబ్లీని ముట్టడించనున్నట్లు తెలంగాణ రాష్ట్ర మాజీ సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం ఆయన రాజాపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల ముందు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్పంచ్‌ల బాధలు వివరిస్తూ అధికారంలోకి వచ్చిన వెంటనే బిల్లులు చెల్లిస్తామని తెలిపారని, గత కొంతకాలం నుండి సంబంధిత మంత్రులు గవర్నర్‌ను కలిసి పత్రాలు కూడా అందజేసినట్లు వివరించారు. ఇప్పటివరకు అప్పుల పాలై రాష్ట్రంలో 79 మంది మాజీ సర్పంచులు ఆత్మహత్య చేసుకున్నారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 8 నెలల నుండి బిల్లులు చెల్లిస్తామని ఆలస్యం చేస్తున్నారని తెలిపారు. గ్రామ అభివృద్ధి ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిధులు ఖర్చు చేసిన మాజీ సర్పంచులకు బిల్లులు వెంటనే అందించి ఆదుకోవాలని, లేనిపక్షంలో ఆందోళన చేపట్టనున్నట్లు ఆగస్టు రెండున అసెంబ్లీ ముట్టడించనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బూర్గు నర్సి రెడ్డి, కనకయ్య, రాములు, పంబ కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.